**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 224 | ఆదివారం, మార్చి 16, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## ఇది జగన్మాత ఆదేశం: పవన్‌కల్యాణ్

ఉత్తరాన పరమశివుని కైలాసం ఉందన్న పవన్ కల్యాణ్

కైలాసం, మురుగన్ వెలిసిన ప్రదేశమే భారతదేశమన్న జనసేనాని

సోషల్ మీడియాలో ఆసక్తికర స్పందన

## కుటుంబాన్ని, పిల్లల్ని తిట్టారని రేవంత్ బాధపడుతున్నారు... కానీ...!: కవిత

భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతామన్న కవిత

రేవంత్ రెడ్డి చేసిందే ఆయనకు తిరిగి వచ్చిందని వ్యాఖ్య

కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్



# మరోసారి నేనే సీఎం : రేవంత్

మొదటిసారి బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతో ఓటు వేశారన్న రేవంత్

రెండోసారి మా మీద నమ్మకంతో ఓటు వేస్తారన్న ముఖ్యమంత్రి

ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల వద్దకు వెళతామని వెల్లడి

కేసీఆర్ రెండుసార్లు అసెంబ్లీకి వచ్చి రూ.57 లక్షల వేతనం తీసుకున్నారు: రేవంత్

2023 డిసెంబర్ నుంచి 2025 ఫిబ్రవరి వరకు రెండురోజులే సభకు వచ్చారన్న సీఎం

శాసనసభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు తెలిపిందని వెల్లడి

కేసీఆర్ కనీసం నియోజకవర్గ పర్యటనలకూ వెళ్లలేదని వ్యాఖ్య

తాను మరోసారి ముఖ్యమంత్రిని అవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శాసనమండలి వాయిదాపడిన అనంతరం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణ ప్రజలు మొదటిసారి బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతో ఓటు వేశారని, రెండోసారి మా మీద నమ్మకంతో ఓటేస్తారని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల నమ్మకాలను నిలబెట్టుకోవడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల వద్దకు వెళతామని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు అని ఆయన వెల్లడించారు. పనిని నమ్ముకొని తాము ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తమకు స్టేచర్ కంటే స్టేట్ ఫ్యూచర్ ముఖ్యమని స్పష్టం చేశారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని పునరుద్ఘాటించారు. హామీ ఇచ్చినట్లుగా కోటి మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తామని, వారు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు కాంగ్రెస్ పార్టీకే వేస్తారని ధీమా

(మిగతా 2వ పేజీలో)





# 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారు: సీఎం చంద్రబాబు

పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

స్థానికులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు

జగన్ కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శలు

పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఇవాళ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శించారు. 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారని ఎద్దేవా చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తన జీవితాశయం అని స్పష్టం చేశారు. ప్రజల ఆహార అలవాట్లు మారడంతో వ్యాధులు పెరిగాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని రకాల జబ్బులకు ఖరీదైన చికిత్స అవసరమవుతోందని

(మిగతా 2వ పేజీలో)

# జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు: అమిత్‌షా

ఇందిరాగాంధీ హయాంలో తనను జైల్లో పెట్టారన్న అమిత్ షా

వారం రోజులు జైల్లో ఉంటే భౌతికంగా దాడి చేశారన్న అమిత్ షా

కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నామన్న కేంద్ర మంత్రి

బీజేపీ అధికారంలోకి వచ్చాక అసోంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయన్న అమిత్‌షా





## ఏపీ నిర్మించ తలపెట్టిన ఆ పథకానికి కేంద్రం పర్యావరణ అనుమతులు నిరాకరించింది: ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమన్న ఉత్తమ్

ఈ అంశంపై కేంద్రాన్ని పలుమార్లు కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడి

తెలంగాణలో కీలక సమయంలో అధికారంలోకి వచ్చాం: ఉత్తమ్

## కేంద్రంపై ఉమ్మేస్తే... ఆకాశంపై ఉమ్మేసినట్టే: బండి సంజయ్

రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్న బండి సంజయ్

దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సవాల్

కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని మండిపాటు

తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి బాధ లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వరని, రుణమాఫీ చేయరని, పంటనష్టం ఇవ్వరని విమర్శించారు. దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద ఉమ్మేస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్టేనని చెప్పారు. కేంద్రంపై, బీజేపీ నేతలపై విమర్శలు చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని చెప్పారు. రైతు సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సూచించారు.



# జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు: అమిత్‌షా

**ఇందిరాగాంధీ హయాంలో తనను జైల్లో పెట్టారన్న అమిత్ షా**

**వారం రోజులు జైల్లో ఉంటే భౌతికంగా దాడి చేశారన్న అమిత్ షా**

**కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నామన్న కేంద్ర మంత్రి**

**బీజేపీ అధికారంలోకి వచ్చాక అసోంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయన్న అమిత్‌షా**



ఇందిరాగాంధీ హయాంలో ఆమెకు వ్యతిరేకంగా విద్యార్థులమంతా కలిసి ఆందోళన నిర్వహించామని, ఆ సమయంలో తాను వారం రోజులు జైల్లో ఉన్నానని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. తన పట్ల కఠినంగా వ్యవహరించారని, తనపై భౌతికంగా దాడి చేశారని ఆరోపించారు. అసోంలోని డెర్గావ్‌లో గల లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, అసోంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అసోంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని అన్నారు. పది వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. మొఘలుల దాష్టీకాలను, సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొన్న లచిత్ బర్ఫుకాన్ పేరును పోలీస్ అకాడమీకి పెట్టడం హర్షణీయమన్నారు. చరిత్రను కేవలం అసోంకు మాత్రమే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా తెలియజేయాల్సి ఉందని అన్నారు.

# సికింద్రాబాద్‌లో కవచ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్

**రూ.39,300 కోట్లతో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు**

**త్వరలో అన్ని రైల్వేస్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యం**

**మహిళా రైల్వేస్టేషన్‌గా బేగంపేట కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**



సనత్‌నగర్: రైల్వే 'కవచ్'రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సికింద్రాబాద్‌లో ఏర్పాటు కానుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సంస్థ తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలవనుందని పేర్కొన్నారు. రైల్వే భద్రతలో కవచ్ వ్యవస్థ ఇప్పటికే పలు ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా విజయవంతమైందని చెప్పారు. బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను రైల్వే అధికారులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. బేగంపేట, చర్లపల్లి, మేడ్చల్, యాకుత్‌పురా, నాంపల్లి, కాచిగూడ, హైటెక్‌సిటీ, హఫీజ్‌పేట్, మలక్‌పేట్, ఉందానగర్ రైల్వేస్టేషన్ల ఆధునీకరణకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంగీకరించారని తెలిపారు. ఆయా రైల్వేస్టేషన్లకు అప్రోచ్ రోడ్ల కోసం భూమిని సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు. బేగంపేట రైల్వేస్టేషన్‌ను రూ.38 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే తొలివిడత పనులు పూర్తయ్యాయని చెప్పారు. దీనిని మహిళా రైల్వేస్టేషన్‌గా మార్చనున్నట్లు కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఇక్కడ సెక్యూరిటీ గార్డ్ నుంచి ఉన్నతాధికారి వరకు అంతా మహిళలే ఉంటారని తెలిపారు. ఇప్పటివరకు జైపూర్‌లోని గాంధీనగర్ రైల్వేస్టేషన్ ఒక్కటే దేశంలో పూర్తిగా మహిళా సిబ్బందితో నడుస్తున్న రైల్వేస్టేషన్‌గా ఉంది.

**రైల్వే ప్రాజెక్టులకు రూ.39,300 కోట్లు..**

తెలంగాణ రాష్ట్రానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేల కోసం కేంద్రం రూ.5,337 కోట్లు కేటాయించిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. అలాగే రైల్వేల ఆధునీకరణలో భాగంగా రూ.39,300 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 1,096 కిలోమీటర్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు చేపట్టినట్లు వివరించారు. 753 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్‌లు నిర్మిస్తామని, 453 ఆర్‌ఓబీ, ఆర్‌యూబీల నిర్మాణం పూర్తిచేశామని వెల్లడించారు. సికింద్రాబాద్ నుంచి తెలంగాణలో ఏడు జిల్లాలను కలుపుతూ 9 స్టాప్‌లతో 5 వందేభారత్ రైళ్లను నడుపుతున్నట్లు తెలిపారు. రూ.715 కోట్లతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. రూ.327 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు కూడా త్వరలో చేపట్టనున్నట్లు ప్రకటించారు. అన్ని రైల్వేస్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

**ఏబీసీడీలు కూడా తెలియకుండా కేంద్రంపై యుద్ధమా?**

ఏబీసీడీలు కూడా తెలియకుండా కేంద్రంపై యుద్ధం చేయాలంటే ఎలా? అంటూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు కిషన్‌రెడ్డి చురకలంటించారు. గతంలో లాగా రెచ్చగొడితే ప్రజలు ఊరుకోరని, చైతన్యవంతులు అయ్యారని పేర్కొన్నారు. డీ లిమిటేషన్ వల్ల సీట్లు తగ్గుతాయని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు.

# భారత్.. ఆధ్యాత్మిక స్ఫూర్తి

**జాతీయ న్యాయ నిపుణుల సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**ప్రజలంతా విలువలు ఆచరించినప్పుడే ధర్మం పరిఢవిల్లుతుందని వెల్లడి**

**న్యాయవాదులు సానుకూల దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి: జస్టిస్ ఎస్వీ భట్టి**




హైదరాబాద్: ఆధ్యాత్మికత, ధర్మ పరిరక్షణలో ప్రపంచానికి భారత్ స్ఫూర్తిదాయకమని.. ప్రజలంతా వాటిని ఆచరించి శాంతి పొందాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉద్ఘాటించారు. ధర్మ రాజ్యం అంటే.. రూల్ ఆఫ్ లా అని.. సరైన విలువలు, సరైన ఆలోచన, సేవలు, కరుణ, నీతి, నైతికత పాటించడమే ధర్మమని వివరించారు. దేశం ధర్మ రాజ్యంగా ప్రగతి బాట పయనించాలని మహాత్ముడు అభిలాషించారని చెప్పారు. ఆర్థిక భారతమే కాదు.. వికసిత్, విరాసిత్ భారత్ ఆవశ్యకతనూ ప్రధాని మోదీ వెల్లడించారన్నారు. మనసును నిగ్రహించుకుని చట్టపరమైన, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడంపై బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో జాతీయ న్యాయనిపుణుల సదస్సు శనివారం హైదరాబాద్‌లోని శాంతి సరోవర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్వీ భట్టితోపాటు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు. గుడిలో పూజలు, అర్చన, ప్రదక్షిణలు చేయడం మాత్రమే కాదు, ధర్మాన్ని పాటించడం కూడా ఆధ్యాత్మికమే అని గవర్నర్ అభిప్రాయపడ్డారు. శాంతి లేని బతుకు నిరర్థకమని.. స్వామి వివేకానందుడే స్ఫూరిగా ఆధ్యాత్మికాన్ని ఆచరించాలని సూచించారు. ఆధ్యాత్మికాన్ని పెంపొందించడంలో బ్రహ్మకుమారీల పాత్ర అభినందనీయమన్నారు. మితిమీరిన 'ఇన్‌స్టంట్'కు అలవాటుపడితే అనారోగ్యాన్ని ఆహ్వానించినవారవుతారని హెచ్చరించారు.

**ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వండి: జస్టిస్ ఎస్వీ భట్టి**

న్యాయమూర్తులు, న్యాయవాదులు సానుకూల దృక్పథంతో ముందుకు సాగినప్పుడే అసాధ్యాలు కూడా సుసాధ్యం కాగలవని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సారస వెంకటనారాయణ భట్టి చెప్పారు. న్యాయవాదులకు స్వీయ అవగాహన ఉండాలని, కేసును, కక్షిదారుడిని అర్థం చేసుకున్నప్పుడే సమర్థ వాదన సాధ్యపడుతుందన్నారు. గెలుపోటములను ఒకేలా స్వీకరించాలని.. అపజయానికి కుంగిపోవడం, విజయానికి పొంగిపోవడం వృత్తినే కాదు, వ్యక్తిత్వాన్నీ దెబ్బతీస్తాయని వ్యాఖ్యానించారు. ఏం చేస్తున్నాం.. ఎలా చేస్తున్నాం.. అనే సమీక్ష అందరికీ అవసరమన్నారు. వృత్తిపరంగా ప్రతికూల ఆలోచనలు వస్తుంటాయని.. కొన్నిసార్లు మనసు కలుషితం అవుతుందని చెప్పారు. సానుకూలత లేకుండా సరైన నిర్ణయం తీసుకోలేమని చెబుతూ.. జరిగిందేదో జరిగిపోయింది.. సానుకూలంగా ముందుకెళ్తాను అనే ధోరణిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ సూరేపల్లి నంద, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్, మాజీ న్యాయమూర్తులు జస్టిస్ వి.ఈశ్వరయ్య, జస్టిస్ బీడీ రాథి, బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎం.రాజేందర్‌రెడ్డి, మాజీ అడ్వొకేట్ జనరల్‌లు దేశాయి ప్రకాశ్‌రెడ్డి, బీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.



# వైసీపీ మూకల దాడిలో మరణించిన రామకృష్ణకు కన్నీటి నివాళులు: నారా లోకేశ్

**చిత్తూరు జిల్లాలో రామకృష్ణ అనే టీడీపీ కార్యకర్త మృతి: జగన్ పై లోకేశ్ ఫైర్**

**జనం ఛీ కొట్టినా హత్యా రాజకీయాలు మానడం లేదన్న నారా లోకేశ్**

చిత్తూరు జిల్లాలో రామకృష్ణ అనే టీడీపీ కార్యకర్త మృతి చెందడం పట్ల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వైసీపీ రాక్షస మూకల దాడిలో గాయపడి మృతి చెందిన చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం కృష్ణాపురానికి చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నానంటూ లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. ఈ దాడిలో రామకృష్ణ కొడుకు సురేష్ గాయపడ్డాడని, అతడికి మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేశానని వెల్లడించారు. శవం దగ్గర పుట్టి, మరో మృతదేహంతో అధికారంలోకొచ్చిన జగన్ మోహన్ రెడ్డిని జనం ఛీకొట్టారు. అయినా హత్యారాజకీయాలు మానడంలేదు. నిందితులను చట్ట ప్రకారం శిక్షిస్తాం. వైసీపీ రక్తచరిత్రకు టీడీపీ సైనికుడిని కోల్పోవడం చాలా బాధాకరం. వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు.

# మరోసారి నేనే సీఎం : రేవంత్

వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలను త్వరలో చెల్లిస్తామని చెప్పారు. ఆదాయాన్ని పెంచి పేదలకు పంచడమే తమ విధానమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి రెండుసార్లు మాత్రమే వచ్చారని, కానీ ప్రతిపక్ష నేతగా ఆయన తీసుకున్న జీతభత్యాలు రూ. 57,84,124 అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. 2023 డిసెంబర్ నుంచి 2025 ఫిబ్రవరి వరకు దాదాపు పదిహేను నెలల పాటు జీతభత్యాలు తీసుకున్నారని తెలిపారు. శాసనసభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు తెలిపిందని గుర్తు చేశారు. లక్షల రూపాయల జీతం తీసుకొని రెండు రోజులు మాత్రమే సభకు రావడాన్ని ఆయన తప్పుబట్టారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా సమస్యలపై చట్టసభల్లో ప్రస్తావించిన సందర్భాలు కూడా లేవన్నారు. కరోనా సమయంలో ఇంటి నుంచి పని చేసేందుకు వెసులుబాటు ఉండేదని, కానీ ఇప్పుడు అది కూడా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్, వర్క్ ఫ్రమ్ ఫాం హౌస్ ఏమైనా ఉందా? అని చురక అంటించారు.

# 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారు: సీఎం చంద్రబాబు

తెలిపారు. ఇలాంటివన్నీ దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 పేరుతో స్పష్టమైన విధానం తీసుకువచ్చామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఏపీ అన్ని విధాలా విధ్వంసానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విపరీతంగా అప్పులు చేసి వెళ్లిందని, ఇప్పుడా అప్పులు తీర్చడంతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోందని తెలిపారు.

# ఇది జగన్మాత ఆదేశం: పవన్‌కల్యాణ్

**ఉత్తరాన పరమశివుని కైలాసం ఉందన్న పవన్ కల్యాణ్**

**కైలాసం, మురుగన్ వెలిసిన ప్రదేశమే భారతదేశమన్న జనసేనాని**

**సోషల్ మీడియాలో ఆసక్తికర స్పందన**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఉత్తరాదిన ఉన్న హిమాలయాలలో పరమశివుని కైలాసం ఉందని, దక్షిణాదిన ఆయన కుమారుడు మురుగన్ నివాసం ఉందని, వారు వెలిసిన ప్రదేశమే ఈ భారతదేశమని పేర్కొన్నారు. ఇది జగన్మాత ఆదేశమంటూ 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చారు. పవన్ నిన్న జనసేన ఆవిర్భావ సభలో హిందీ భాష నేపథ్యంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీయడం, ప్రకాశ్ రాజ్ కౌంటర్లు వేయడం, బీజేపీ నేతలు పవన్ కు మద్దతుగా వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో పవన్ చేసిన తాజా ట్వీట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

# కుటుంబాన్ని, పిల్లల్ని తిట్టారని రేవంత్ బాధపడుతున్నారు... కానీ...!: కవిత

**భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతామన్న కవిత**

**రేవంత్ రెడ్డి చేసిందే ఆయనకు తిరిగి వచ్చిందని వ్యాఖ్య**

**కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్**

తనను, తన కుటుంబాన్ని, తన పిల్లలను తిట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బాధపడ్డారని, కానీ గత ఐదారేళ్లుగా వారు చేసిన పనే ఈరోజు ఆయన మీదకు తిరిగి వెళ్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతామని, మనం చేసింది మనకు తిరిగి వస్తుందని భావిస్తుంటామని పేర్కొన్నారు. అందుకే రేవంత్ రెడ్డి చేసింది ఆయనకు వాపస్ (తిరిగి) వచ్చిందని పేర్కొన్నారు. ఆయన మొదలుపెట్టిన విష సంస్కృతి తిరిగి ఆయన మెడకే చుట్టుకుందని ఆమె అన్నారు. తద్వారా, మనం ఏది చేస్తామో అదే తిరిగి వస్తుందని ముఖ్యమంత్రి విషయం ద్వారా మనకు రుజువైందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యులం హుందాగా ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందుకే, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆ తర్వాత మాట్లాడదామని చెప్పామని వెల్లడించారు. కానీ అందుకు ముఖ్యమంత్రి అంగీకరించలేదని ఆయన తెలిపారు. ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేశారని, కానీ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఎలా ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. 'ఎవరైనా సరే నేను బట్టలూడదీసి బజారులో ఊరేగిస్తా'నని రేవంత్ రెడ్డి మాట్లాడిన ఈ రోజు చరిత్రలో బ్లాక్ డే అని ఆమె అన్నారు. తన కుటుంబాన్ని తిడుతున్నారని చెబుతూనే, ఆయన ప్రయోగిస్తున్న భాష సరిగ్గా లేదని అన్నారు. యథా రాజా తథా ప్రజ కాబట్టి మీరు మాటలు మాట్లాడటం ఆపివేయాలని సూచించారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగ తీర్మానానికి ధన్యవాదాలు చెప్పడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలికి వచ్చారని చెప్పారు. ఆ సమయంలో, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులం ఆయనను డిమాండ్ చేశామని తెలిపారు. కానీ మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారికి కూడా కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ మీద మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి తన హుందాతనాన్ని పెంచుకోవాలని హితవు పలికారు.

# ఏపీ నిర్మించ తలపెట్టిన ఆ పథకానికి కేంద్రం పర్యావరణ అనుమతులు నిరాకరించింది: ఉత్తమ్

**ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమన్న ఉత్తమ్**

**ఈ అంశంపై కేంద్రాన్ని పలుమార్లు కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడి**

**తెలంగాణలో కీలక సమయంలో అధికారంలోకి వచ్చాం: ఉత్తమ్**



ఆంధ్రప్రదేశ్ నిర్మించ తలపెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతులను నిరాకరించిందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలతో ఆంధ్రప్రదేశ్ రాయలసీమ ఎత్తిపోతలను నిర్మించాలని భావించిందని ఆయన అన్నారు. అయితే, అంతర్ రాష్ట్ర నిబంధనలను ఉల్లంఘించి ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందంటూ పలుమార్లు కేంద్రానికి ఫిర్యాదులు చేశామని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు. కేఆర్ఎంబీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టు నిర్మించాలన్నది ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని అన్నారు. పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించారని పేర్కొన్నారు. తెలంగాణలో కీలక సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో వాటాను కాపాడుకోవడానికి చర్యలు తీసుకుందని చెప్పారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడి సమగ్రంగా వివరించినట్లు చెప్పారు. ఫిబ్రవరి 27న జరిగిన 25వ సమావేశంలో ఎన్జీటీ ఉత్తర్వులను సమీక్షించి నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారించిందని తెలిపారు. కృష్ణా జలాశయాల్లో తెలంగాణ హక్కు కోల్పోకుండా చూడటంతో పాటు విధానపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.





## ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి15

ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ చింతలపూడి శాసనసభ్యులు కుమార్ పిలుపునిచ్చారుజిశనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫైర్ స్టేషన్ పరిశుద్ధ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మొక్కలు నాటారుపర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో విలీనం కావడానికి 1000 సంవత్సరాలు కాలం పడుతుందని దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రజలు ప్రమాదాన్ని గుర్తించాలన్నారుపరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని రోషన్ కుమార్ హితవు పలికారుప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని రోషన్ కుమార్ సూచించారు



## రెంటచింతలలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 15, రెంటచింతల.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం లో స్వచ్ఛ- ఆంధ్రా కార్యక్రమం జరిగింది. ప్రతి నెలలో ప్రతి మూడవ శనివారం పరిశుభ్రమైన, పచ్చదనం మరియు ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ గా ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఆఫీస్ పరిసరాలల్లో చెత్తను క్లీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటీసీ సి ఓ మాడెబోయిన గురు ప్రసాద్, హరిత రాయబారులు పాల్గొన్నారు.




## బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షిరాం 91జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ మనదనపల్లె, 15 మార్చి 2025: బీఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత కాన్షీరాం జయంతి వేడుకలు మదనపల్లె పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతం కుమార్ ఆదేశాలతో నిర్వహించిన కార్యక్రమంలో బీఎస్పీ గూడుపల్లి శివ కుమార్ జిల్లా ఆర్గ నై జింగ్, జిల్లా సెక్రటరీ మహేష్ బాబు ప్రజా సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మదనపల్లె జిల్లా ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి రోగులకు, పాలు, బ్రెడ్లు,పండ్లు అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ, ప్రశాంత్,రమణ, శ్రీను, ప్రసాద్, బద్రి, హర్ష, సహదే, రెడ్డి,గూడుపల్లి శివ కుమార్ జిల్లా ఆర్గ నై జింగ్ ఆధ్వర్యంలో కాన్షీరాం 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.




## మాచర్లలో ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన సదస్సు.

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చ్ 15.

మాచర్ల పురపాలక సంఘం కమిషనర్ వేణుబాబు ఆదేశాల మేరకు, శనివారం మాచర్ల పట్టణంలోనీ పదో వార్డులో మున్సిపల్ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమములో భాగంగా, స్వచ్ఛ మాచర్లను తీర్చిదిద్దేక్రమంలో, మాచర్ల పట్టణ పరిధిలో 120 మైక్రాన్స్ లోపు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని తెలిపారు. కావున పట్టణ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల గ్లాసులు, టీ కప్పులు బాటిల్లు, మరియు ఇతర సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ కవర్లు హెూల్సేల్, రిటైల్, అమ్ము అన్ని వర్గాల వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం ద్వారా, ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. వీటికి బదులుగా క్లాత్ జ్యూట్, మరియు అల్టర్నేటివ్ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్స్ వాడవలసినదిగా కోరారు. అట్లు కాకుండా పట్టణ పరిధిలో బహిరంగా ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అమ్మిన వారికి రూ.2500/-లు, వినియోగించిన రూ.5000/-లు అపరాధ రుసుము విధించబడునని తెలిపారు. జ్యూట్ బ్యాగులు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు ఆర్పీలు భూలక్ష్మి, గాయత్రి, విజయ, మల్లేశ్వరి, శాంటేషన్ సెక్రెటరీ విజయసాగర్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విజయవంతంగా సాగిన ప్రజా దర్బార్





జనసముద్రంన్యూస్, మార్చి 15, వెల్దుర్తి మండలం.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేతులు మీదుగా ప్రజలు సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. అలాగే ప్రజల వద్ద నుండి అర్జీలను అందుకున్న ఎమ్మెల్యే ఖున్నంగా పరిశీలించి సంతకాలను చేశారు. అలాగే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజాదర్బార్ ద్వారా ప్రజల భూములు కబ్జాలకు గురి అయినట్లు 50 వినతి పత్రాలు అందాయని అలాగే పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి అనేక సమస్యలపై ప్రజల వద్ద నుండి తమకు అర్జీలు అందాయని ఆయన తెలిపారు. అలాగే వీటికి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే ఈ సమస్యలకు తగిన న్యాయం చేయాలని ఆదేశించారు. అలాగే నన్ను అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు న్యాయం చేస్తానని ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, అలాగే సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలకు పాల్పడితే సహించబోనని తెలియజేశారు. అలాగే గతంలో మాచర్ల నియోజకవర్గంలో కులాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందిన ప్రతిపక్ష నాయకులు మరల కులాల మధ్య గొడవలు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి గొడవలకు ప్రజల దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో ముందుకు అడుగులు వేయాలని, అలాగే మన నియోజకవర్గ అభివృద్ధిలో భాగం కావాలని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని, మాచర్ల నియోజకవర్గ ప్రజల శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలిగించినా సహించబోనని కరాఖండిగా తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అలాగే ప్రతిపక్షాలు తాము రాజకీయంగా లబ్ధి పొందడం కోసం ప్రజల మధ్య చిచ్చు రేపి కులమతాల పేరుతో రెచ్చగొట్టి నీచ రాజకీయాలను చేసే ఆలోచన చేస్తున్నారని ఇలాంటి రాజకీయాలు చేస్తే తాటతీస్తామని జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ ప్రజాదర్బార్ సందర్భంగా తెలియజేశారు. అభిమానం ప్రశంసిస్తుంది. బానిసత్వం భజన మాత్రమే చేస్తుంది. ఈ మాత్రం తెలుసుకోలేని వానిని కాను నాకు అన్నీ తెలుసు కానీ ఎందుకు మౌనంగా ఉంటున్నానో అర్థం చేసుకోండి. అభివృద్ధి వైపే నా అడుగులు, మీ క్షేమమే నా క్షేమము అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు మరియు అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, చుట్టుపక్కల గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాచర్ల కూరగాయల మార్కెట్ లో జరిగిన స్వచ్ఛభారత్.





జనసముద్రంన్యూస్, మార్చి 15, మాచర్ల. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్ నందు శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్లో ఉన్న వ్యర్థాలను అధికారులతో కలిసి, చీపురుతో శుభ్రం చేశారు. పనిచేస్తున్న పరిసరాలు బాగున్నప్పుడే, ఆరోగ్యం బాగుంటుందని ఈ సందర్భంగా కూరగాయల వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం అటవీ శాఖ క్షేత్రస్థాయి అధికారి వారి కార్యాలయం, ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటవీ శాఖ కార్యాలయంలో మొక్కలను పరిశీలించారు. అలానే ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్య సౌకర్యాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న మందులు, కొరతగా ఉన్న వైద్య పరికరాల వివరాలను వైద్యులతో మాట్లాడి ఆరా తీశారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎక్కడ?మాచర్ల అటవీశాఖ క్షేత్ర స్థాయి కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎక్కడ అని ఫారెస్ట్ రేంజ్ అధికారి విజయలక్ష్మీని ఎమ్మెల్యే జూలకంటి ప్రశ్నించారు. ఫారెస్ట్ కార్యాలయంలో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణం పై ఆయన మండిపడ్డారు. అటవీశాఖ కార్యాలయము ఇలా ఉంటే.., నియోజకవర్గం పరిధిలో ఉన్న అడవుల్లో క్లీన్ అండ్ గ్రీన్ ఉంటుందా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తిరిగి ఒక రోజు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అప్పటిలోగా కార్యాలయంలో పేరుకున్న వ్యర్థాలను తొలగించి పరిసరాలను గ్రీనీష్ గా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ నిర్వహణలో కార్యక్రమంలో నిమగ్నమయినా కారంపూడి ఎం. ఆర్. ఓ. వెంకటేశ్వర నాయక్.

జనసముద్రం న్యూస్ కారంపూడి, మార్చ్ 15,(పల్నాడు జిల్లా )

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నెలలో ప్రతి మూడవ శనివారం ప్రతి ప్రభుత్వ అధికారి పరిశుభ్రతలో భాగంగా,తమ పరిసర ప్రాంతాలను తామే పరిశుభ్రపరుచుకోవాలని ఆదేశాలతో కారంపూడి మండల ఆఫీస్ వద్ద ఎమ్మార్వో వెంకటేశ్వర నాయక్ తమ సిబ్బందితో కలిసి తమ ఆఫీసు ప్రాంగణాన్ని ఊడ్చి శుభ్రపరుచుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ, నెలలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణలో మేము పాల్గొని పరిసరాలను శుభ్రపరచడం, అంటే మేము వచ్చి ఊరంతా ఊడుస్తామని కాదని, మేము ఈ విధమైన కార్యక్రమాలు చేయడం వలన ప్రజలలో చైతన్యం వచ్చి,తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగాను, పరిశుద్ధతగాను ఉంచుకుంటారని, ప్రజలను చైతన్యవంతులను చేయుట కొరకే ప్రభుత్వము ఇటువంటి కార్యక్రమాలను తాము చేస్తూ, ఉద్యోగస్తులు చేత చేపిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు కూడా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుతున్నారు. ప్రభుత్వము ఇలాంటి పనులను చేయించడం వలన తమకేదో అవమానం జరిగినట్లుగా భావించి, కొంతమంది ఉద్యోగులు అసహనానికి గురవుతున్నారని, అలాంటి



అపోహలను ఎవరు మనసులో పెట్టుకోకూడదని,మనం పని చేస్తూ ఇతరులకు ఆదర్శం గా ఉంటూ, వారితో పనిచేయించగలిగితే మనము వారిని చైతన్యవంతులను చేసిన వారమవుతామని, ప్రభుత్వం వారు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వీఆర్వోలు, ఎం. ఆర్. ఓ. ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న భూషరీ గ్రూప్ రెడ్ బుల్ కువైట్ బృందం




ముక్కా వారి పల్లి : జన సముద్రం న్యూస్ మార్చి 15

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో వెలసి యున్న ఆలయం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆలయం (ఆశ్రమం )(నిత్య అన్నదాన సత్రం) కాశీనగరం అప్పారావు సర్కిల్ నందు15- 03-2025 న అద్భుత అన్నదానం జరిపించారు వివరాలలోకి వెళితే భూసారి రెడ్బుల్ కువైట్ వారి బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల అన్న సంతర్పణ కేంద్రాలను ఎంచుకొని నెలకు ఓ సారి అన్న సంతర్పణ చేయడం భూషారి రెడ్ బుల్ కువైట్ వారి బృందం లక్ష్యంగా ఎంచుకొని ప్రతి సంవత్సరం జనవరి మొదలు డిసెంబర్ వరకు ప్రతి నెల ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్క ఆశ్రమాన్ని ఎంచుకొని అన్న సంతర్పణ కేంద్రాలను ఎంచుకొని జనవరిలో ఒక ప్రాంతంలో అన్నసంతర్పణ ఫిబ్రవరిలో ఒక ప్రాంతంలో అన్నసంతర్పణ మార్చిలో ఒక ప్రాంతంలో అన్నసంతర్పణ ఇలాగా చెప్పుకుంటూ పోతే 12 నెలలుగా 12 అన్నసంతర్పణ కేంద్రాలను ఎంచుకొని సమస్త్రం పొడవున 12 నెలలు 12 అన్నదాన ఆశ్రమం లు ఎంచుకొని ఎంతోమంది పేదల ఆకలి తీరుస్తూ ఎన్నో ప్రాంతాల వారి ఆకలి తీరుస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటూ 15. 3.25 న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన



ఆశ్రమంలో బూసారి రెడ్ బుల్ కువైట్ వారి బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లాలో ఓబులవారిపల్లె మండలం పరిధిలోని ప్రాంతంలో ఉన్న భూసారే రెడ్ బుల్ కువైట్ బృందం వారి కమిటీ సభ్యుల సమక్షంలో కమిటీ మెంబర్స్ మిత్రులతో మల్లు .నాగిరెడ్డి, చిల్లా. మురళీమోహన్, కుంపటి.సాంబశివారెడ్డి, కలిసి వారి చేతులు మీదుగా ఎంతోమంది పేదలకు అన్న సంతర్పణ ద్వారా ఆకలి తీర్చి వారి చేతులు మీదుగా వడ్డించి గొప్ప మానవత్వం చాటుకున్న భూసారి రెడ్ బుల్ కువైట్ %ఁ% ఆంధ్రప్రదేశ్ వారి బృందం వారికి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వారి బృందం ప్రత్యేక కృతజ్ఞతలు ప్రత్యేక ధన్యవాదాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇలాగే ప్రతినెల నెలలో ఒక రోజు గానీ ఒక పూట గాని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకొని ప్రతి నెల నెలలో ఒకరోజు అన్నసంతర్పణ జరిపించి ఆశ్రమం నకు అండగా నిలవాలని ప్రత్యేకంగా తెలిపారు. ముఖ్య గమనిక :-అన్ని ప్రాంతాల వారు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించ వలెనని ప్రత్యేకంగా తెలిపారు 9703105755, 7386101853, 7382868619, 9030068619, 7893603901 ,8096480915, 8501005384 ,8688069374.




# విజయవాడలో సురభి నాటక మహోత్సవాలు

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం(విజయవాడ),మార్చ్15,దక్షిణ మండల సాంస్కృతిక కేంద్రం,(తంజావూర్),ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక సృజనాత్మక కేంద్రం,(విజయవాడ)వారి ఆద్వర్యంలో 15-3-2025నుంచి20-3-2025వరకు ప్రతి రోజూ సాయంత్రం6-30 నుంచి ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ఆడిటోరియంలో నాటక ప్రదర్శనలు జరుగుతాయని నిర్వాహకులు చెబుతున్నారు,,శ్రీ వేంకటేశ్వర సురభి ధియేటర్ వారిచే మార్చ్ 15వ తారీఖున భక్త ప్రహ్లాద అనే నాటక ప్రదర్శన వుంటుందని,అలాగే మార్చ్ 16వ తారీఖున భానోదయ నాట్య మండలి వారిచే లవకుశ నాటక ప్రదర్శన వుంటుందని,మార్చ్17వ తారీఖున శ్రీ బాలాజీ సురభి దియేటర్ వారిచే శ్రీ కృష్ణ లీలలు అనే నాటక ప్రదర్శన వుంటుందని,మార్చ్18వ తారీఖున శ్రీ వేంకటేశ్వర నాట్య మండలి వారిచే పాతాళ భైరవి అనే జానపద నాటక ప్రదర్శన వుంటుందని,20-3-2025వ తారీఖున శ్రీ ఎన్,ప్రసాద్ సురభి నాటక కళా మండలి వారిచే ,మాయాబజార్ అనే పౌరాణిక నాటక ప్రదర్శన వుంటుందని నిర్వాహకులు చెబుతున్నారు,,కాబట్టి కళాకారులు,కళాభిమానులు, కలపోషకులు,అందరూ విచ్చేసి మా యొక్క కార్యక్రమాలను తిలకించి జయప్రదం చేసి కళలను సంస్కృతులను కళాకారులను ఆదరించాలని నిర్వాహకులు కోరుతున్నారు,,ఈ నాటకాలన్నీ లైవ్. సినిమా ఎఫెక్ట్స్ విజువల్ ఎఫెక్ట్స్ తో వుంటాయని కావున సకుటుంబ పరివార సమేతంగా విచ్చేసి తమ యొక్క నాటక ప్రదర్శనలను తిలకించాలనీ నిర్వాహకులు మనవి చేసుకుంటున్నారు,,,



# సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను విశాఖ నగరం నుంచి తరిమి కొట్టండి కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు పిలుపు

జనసముద్రం న్యూస్,దువ్వాడ,విశాఖపట్నం,మార్చ్15 సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను విశాఖ నగరం పరిధి 88 వార్డు లో కనబడకుండా చెయ్యాలని వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా దువ్వాడ సెక్టర్ -1 సచివాలయం 401 పరిధిలో ర్యాలీ గా వెళ్లి వార్డు ప్రజలకు షాపుల యాజమాన్యాలకు అవగాహన కల్పించారు. రేపటి కోసం సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పునర్వియోగ వస్తువులను ప్రోత్సహించాలన్నారు. ప్లే కార్డ్స్ ప్రదర్శన ప్లాస్టిక్ వద్దు. నారసంచులు ముద్దు. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం,అని నినాదాలు ఇచ్చారు. శానిటరీ సెక్రెటరీస్ స్వచ్ సర్వేక్షన్ 2024 - 25 సం ,. విశాఖ నెంబర్ వన్ స్థానం నిలబట్టాలని చీపురు పట్టి రోడ్లు, శుభ్రం చేశారు. తడి - పొడి చెత్త వేరుచేసి జివిఎంసి బండికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, గొలగాని అప్పారావు, త్రిమూర్తులు, శేఖర్, ఖుషి మా, లక్ష్మి, సూపర్వైజర్స్, శానిటరీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా జరిగిన ఉప్పలపాడు వీరబ్రహ్మేంద్ర స్వామి తిరునాళ్ళ

జనసముద్రంన్యూస్, మార్చి 15, వెల్దుర్తి మండలం.



పల్నాడుజిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని ఉప్పలపాడు గ్రామంలో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గర్భగుడి లోని స్వామి వారిని అలంకరించారు. పురోహితులు దేవస్థానం లో హోమం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో గ్రామస్తుల సహకారం తో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# కదిరి కొండ అభివృద్ధికి కృషి చేస్తాం భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ

కదిరి, జన సముద్రం న్యూస్, మార్చి 15:-కదిరికొండ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ, ప్రముఖ న్యాయవాది కృష్టం సుబ్బరాజు గుప్తా,సామాజిక వేత్త పచ్చి పులుసు నరసింహమూర్తి,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి,బిజెపి కదిరి పట్టణ అధ్యక్షులు పీట్ల రామకృష్ణ,కదిరి పట్టణ జనసేన అధ్యక్షులు కుటాల లక్ష్మణ్ పాల్గొని కదిరి కొండ అభివృద్ధిని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ మాట్లాడుతూ కదిరికొండ అభివృద్ధి మరియు గిరిప్రదక్షిణ ఉత్సవం ప్రారంభించేందుకు కదిరి కొండ చుట్టూ దాదాపు 6-7 కి.మీ రహదారి ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించడం జరిగింది.ఈ విషయమై కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తో చర్చించి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పథకంలో భాగంగా నిధులు తీసికొనివచ్చి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో కదిరికొండ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి అశోక్ బాబు,ఖద్దర్ వెంకటరమణ,కడపల సోమశేఖర్ రెడ్డి,మహిళా నాయకురాలు కృష్ణవేణమ్మ,రమణ, వెంకటేష్,నాగేష్,హరీష్ బాబు,శీన,బాలు పాల్గొన్నారు.

# గుడివాడలో అవినీతికి తావు లేదు...ఆధారాలతో నిరూపిస్తే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటా: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము






జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చి. 15. టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో గుడివాడ టౌన్, మండల పార్టీ నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే రాము.గుడివాడ అభివృద్ధికి ఎన్నెన్నో ప్రణాళికలు వేస్తున్నా...ఆర్థిక ఇబ్బందులు ఉన్న సీఎం చంద్రబాబు సహకారంతో గుడివాడకు నిధులు వస్తున్నాయి...కంకిపాడు రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులే జరుగుతున్నాయి....కూటమి ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకుంటుందినాతో సహా పార్టీలో ఉన్న అందరూ తెలుగుదేశం కార్యకర్తలే...అంతర్గత విషయాలను స్వయంగా నా దృష్టికి తీసుకురండి...సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెడితే.. సీరియస్ గా పరిగణిస్తా...గుడివాడ పేరును చెడగొట్టేలా అసత్య వదంతులు వ్యాప్తి చేస్తే సహించే ప్రసక్తి లేదు...సమావేశంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లో ఏ ఒక్కరికైనా అన్యాయం జరిగిందా?...నిరూపించాలని చాలెంజ్ చేస్తున్న. కావాలనే కొందరు అసత్య వదంతులు వ్యాప్తి చేస్తున్నారు.ఇప్పటివరకు నా ఖర్చులకు... నేను సంపాదించిన డబ్బులనే వినియోగిస్తున్నాను. నేను ప్రజలకు మంచి చేయడానికి వచ్చాను... సంపాదించుకోవడానికి కానే కాదనీ గుండెల మీద చెయ్యి వేసి చెప్పగలను.నిజాయితీగా ఉంటూనే పార్టీ శ్రేణులను బలోపేతం చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నాను.రోడ్ల అభివృద్ధికి మంజూరైన పదికోట్లతో గుడివాడలో త్వరలో వర్కులు స్టార్ట్ అవుతాయి. అభివృద్ధి చేయడమే కాక, గత ప్రభుత్వం గాలికి వదిలేసిన అనేక పనులను గాడిలో పెట్టి ముందుకు తీసుకెళుతున్నాం.అనేక ఏళ్లుగా పట్టించుకోని పాత త్రాగునీటి చెరువు మరమ్మత్తులు పూర్తి అయ్యాయి... త్వరలో అందుబాటులోకి వస్తుంది.కంకిపాడు రోడ్డు అభివృద్ధికి జరుగుతున్న పనులు తాత్కాలికమే... కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్డు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుంది.ఎన్నికల ముందు పార్టీలో వచ్చిన వారితో సహా అందరం టిడిపి కార్యకర్తలమే. గుడివాడలో టిడిపి అఖండ విజయానికి అందరూ కష్టపడ్డారు. వర్గాల పేరుతో అనవసర రాద్ధాంతం వద్దు.అవినీతి జరిగిందనిపిస్తే ఆధారాలతో నా దృష్టికి తీసుకురండి కచ్చితంగా చర్యలు తీసుకుంటా.ఎన్నికల తర్వాత ఎవరిని పార్టీలోకి తీసుకునే ప్రసక్తి లేదు.గుడివాడ అనేది టిడిపికి గుండెకాయ లాంటిది.ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత తప్పనిసరిగా ఉంటుంది..మంచి ఉంటే మైక్ లో చెప్పండి... చెడు ఉంటే నాతో చెప్పండి...ఈ సమావేశంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, పార్టీ నాయకులు పంద్రాజు సాంబయ్య,గుడివాడ టౌన్ మరియు రూరల్ మండల పరిధిలోని టిడిపి నాయకులు, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర...ప్రతిజ్ఞలో పాల్గొన్న ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్. 15.

మనందరం సంకల్పించి స్వచ్ఛ గుడివాడను రూపొందించుకుందాం:ఎమ్మెల్యే వెనిగండ్ల రాములిస్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర....ప్రతిజ్ఞలో పాల్గొన్న ఎమ్మెల్యేలిపరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి....ప్రజలందరు కలిసి సంకల్పిస్తేనే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని మున్సిపల్ పార్కులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ ఉద్యోగులు మరియు మెప్మా సిబ్బంది శ్రమదానం చేసి, పార్కులో చెత్తను తొలగించారు. అనంతరం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞలో ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా ప్రతిరోజు కొంత సమయం ప్లాస్టిక్ నివారిద్దాం అన్న నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు.ముఖ్యంగా అవగాహన లేమితో కొందరకి ఎక్కడ పడితే అక్కడ చెత్త వెయ్యడం అలవాటుగా మారిందన్నారు. ప్రజలు పాత అలవాట్లను మార్చుకొని పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఎమ్మెల్యే రాము అన్నారు.స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు ఎంతో ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలకు అవగాహన




కల్పించి, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనలో మనందరం భాగస్వామ్యం అవుదామని మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే రామ పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్లు అప్పారావు, లావణ్య, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, వడ్డాది నాగరాజు, రబ్బానీ మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో పుట్టపర్తి ని అగ్రస్థానంలో నిలుపుదాం

## అందరం కలసి కట్టుగా పరిశుభ్ర పుట్టపర్తి గా మారుద్దాం.

## పుట్టపర్తిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, మార్చి 15:-పుట్టపర్తిని పరిశుభ్ర పుట్టపర్తి పట్టణంగా తీర్చిదిద్దుదామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నెలలో మూడవ శనివారాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టింది అందులో భాగంగా శనివారం పుట్టపర్తి పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం నుంచి కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు హాజరయ్యారు.ముందుగా స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలో స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పరక పట్టి చెత్త చెదారాన్ని ఊడ్చారు.పుట్టపర్తి పట్టణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.చెత్త నుంచి సంపద సృష్టించి,స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవడానికి ప్రజలంతా సహకరించాలని వారు కోరారు.ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వంటి వాటిని పడేయ వద్దని,మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేస్తోందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ప్రజల




భాగస్వామ్యంతో పుట్టపర్తి నగరాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి ప్రశాంతతకు మారుపేరు ఉన్నారు అలాగే పరిశుభ్రతకు కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పుట్టపర్తి పట్టణం లో చెత్తాచెదారం పరిశుభ్రత విషయంలో అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించి క్లీన్ పుట్టపర్తి క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ గా నిలపాలని కోరారు. ఈ కార్ర్యమంలో పుట్టపర్తి పట్టణ ప్రజా ప్రతినిధులు,మున్సిపల్,వైద్య ఆరోగ్యశాఖ,పట్టణ ఆరోగ్య శాఖ,స్థానిక కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరేవుల నెహ్రూ నగర్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం






లక్కిరెడ్డిపల్లి : జనసముద్రం న్యూస్ మార్చి 15

మండలంలోని మద్దిరేవుల గ్రామంలోని , నెహ్రూ నగర్ లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శి రజినీస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాలలో ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వ్యర్థాలను నిరోధించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.అనంతరం వివిధ శాఖ అధికారులతో గ్రామస్థులతొ ఈరోజు గ్రామ సభ ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వ్యర్థాల వలన వచ్చే అనర్థాలను పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి వివరించారు. గతంలో ప్లాస్టిక్ సంచులు లేకుండా గోనే సంచులు, నూలు సంచులు, ద్రవ పదార్థాలను సిల్వర్ పాత్రలు వినియోగించేవారని ప్రస్తుతం ప్లాస్టిక్ కవర్ లతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని అలాగే ఎక్కువగా హెూటల్ లలోవేడిగా ఉన్న ఆహార పదార్థాలను ప్లాస్టిక్ ప్లేట్లు కప్పుల ను వినియోగించడం వలన ప్లాస్టిక్ పదార్థం కరిగి ఆహార పదార్థాలతో కలిసి కేన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వస్తున్నాయని 40 కంటే తక్కువ మైక్రాన్ మందం కలిగిన కవర్లు పర్యావరణం లో కలవని దీని ద్వారా పర్యావరణం దెబ్బతింటోందని తెలిపారు. తదుపరి ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తే భారీ జరిమానా తో పాటు చట్ట పర చర్యలు తీసుకునే విధంగా గ్రామ సభలో తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తుమ్మల చంద్రమ్మ పంచాయతీ కార్యదర్శి రజినీష్ రెడ్డి,, సిరిబాబు, వేణు, అగ్రికల్చర్ అసిస్టెంట్ లావణ్య, మహిళా పోలీస్ నందిని, వెటర్నరీ అసిస్టెంట్ జోనశాంత రాజ్ ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఏఎన్ఎం విజయ కుమారి అంగన్వాడీ కార్యకర్త గంట లక్ష్మిదేవి,అంగన్వాడీ సహాయకురాలు కావలి రామ లక్ష్మి ఉపాధి కూలీలు డ్వాక్రా సభ్యులు గ్రామస్తులు, తదితర పాల్గొన్నారు.





## కీ"శే"సూరే హనుమంతరావు, సీతారామాంజనేయులు జ్ఞాపకార్థం

## 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 15, కారంపూడి.

శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణములోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం కీర్తిశేషులు సూరే హనుమంతరావు, సూరే సీతారామాంజనేయులు జ్ఞాపకార్థం ఈవారం దాతలుగా సూరే నాగేశ్వరి అల్లుళ్ళు కూతుళ్లు కొలిశెట్టి వెంకటరమణ ధర్మపత్ని నాగలక్ష్మి దేవరశెట్టి సైదారావు ధర్మపత్ని లీలావతి సముద్రాల భాను సురేష్ కుమార్ ధర్మపత్ని రమాదేవి గర్రే వెంకట రవీంద్రబాబు ధర్మపత్ని అనురాధ వీరు సహకారం అందించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సూరే గీత, సూరే వెంకటరామమ్మ, కొత్త సత్యవతి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి భవనారి అనంత లక్ష్మి,పల్లా పద్మ కొల్లిపర వెంకట లక్ష్మీ కుమారి గుండా మహేశ్వరి, దేవరకొండ శైలజ, చింతా సుశీల, సూరే ధనలక్ష్మి, చింతల శారద, గుండా కమల కుమారి, ఏచురి లక్ష్మి, భాను తేజ, తదితరులు పాల్గొన్నారు



## జీలుగుమిల్లిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

జన సముద్రం న్యూస్ మార్చ్ 15 జీలుగుమిల్లి

ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు విద్యా సంస్థల్లో కూడా...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహణకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లిలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. డి.ఎల్.పి.ఓ.ఎండి రజాహుల్లా, ఎంపీడీవో వెంకట లక్ష్మి, సర్పంచ్ చిర్రి జగదాంబ ఇతర అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యం. ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. అది మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయం అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాల్సి ఉంది. ఫైళ్లను, ఫర్నీచర్‌ను క్రమ పద్ధతిలో ఉంచుకోవడం, ప్రజల రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అడ్డంకులు లేకుండా చేయడం వంటివి అందులో భాగం. నెలకో అంశాన్ని ?థీమ్‌గా తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించింది.



## డ్వాక్రా సంఘాల్లో జరిగిన

## కుంభకోణాలు వెలికి తీస్తాం : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, మార్చి 15, మాచర్ల, వెల్దుర్తి.

మాచర్ల నియోజకవర్గం డ్వాక్రా సంఘాల్లోని మహిళలను మోసం చేసి వారికి తెలియకుండా బ్యాంకుల నుంచి పొదుపు చేసుకున్న డబ్బులు కాజేసిన యానిమేటర్ల పై వారి వెనుకనున్న వైసీపీ నేతలపై కేసులు నమోదు చేసి త్వరలోనే విచారణ ప్రారంభిస్తామని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్ల కాలంలో నియోజకవర్గ పరిధిలో డ్వాక్రా సంఘాల్లో జరిగిన అవినీతి గురించి దృష్టికి వచ్చిందని, అనేక ఫిర్యాదులు అందాయని వాటిపై శాఖపరమైన విచారణ నిర్వహిస్తున్నామని అన్నారు.



## ప్లాస్టిక్ ను నివారిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

అక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ మార్చ్ 15 లక్కిరెడ్డి పల్లెలోప్రతి నెలలో మూడో శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్యాంధ్ర అనే కార్యక్రమము ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరుగుతున్న విషయం మనకు తెలిసిందే ప్లాస్టిక్ వద్దు ఆరోగ్యం ముద్దు పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలియజేశారు మండల తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య తెలియజేశాడు ఈ కార్యక్రమంలో , ఎంఈఓ మండల తెలుగు యువత అధ్యక్షులు ఫకీరయ్య ఏపీఓ సచివాలయ ఉద్యోగులు,టెక్నికల్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అంగన్వాడీ డిపార్ట్మెంట్ ప్రజలు కలసి పాల్గొనడం జరిగినది

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో

### కె యు డి ఏ చైర్మన్ ముక్కా .రూపానంద రెడ్డి, సర్పంచ్ ఎర్రబాపు. రవిశంకర్ రెడ్డి







ముక్కావారి పల్లి జన సముద్రం, న్యూస్ మార్చ్ 15 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్, రైల్వే కోడూరు టీడీపీ పార్టీఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రజలు ముందుకు రావాలని పిలుపుప్లాస్టిక్ రహిత, క్లీన్ అండ్ గ్రీన్ టౌన్‌గా రైల్వేకోడూరును తీర్చిదిద్దుకోవడంలో ప్రజలందరూ కలిసి రావాలని ఛైర్మన్, రైల్వే కోడూరు టీ.డీ.పీ, పార్టీ ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్‌లో భాగంగా మార్చి 15 , శనివారం నాడు ఓబులవారిపల్లి మండలం అమృతవారిపల్లె(గొల్లపల్లి ) గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఛైర్మన్, రైల్వేకోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, కూటమి నాయకులతో ముక్కావారి పల్లె గ్రామపంచాయతీ యువ సర్పంచ్ ఎర్ర బాబు. రవిశంకర్ రెడ్డి కలిసి ముక్కా రూపానందరెడ్డి , ముక్క వారి పల్లె యువ సర్పంచ్ ఎర్రబాపు. రవిశంకర్ రెడ్డి స్వయంగా వీధులను ఊడ్చారు. ఈ సందర్భంగా ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ.స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి నెల 3 వ శనివారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. విజనరీ సీఎం చంద్రబాబు గారి దిశానిర్దేశంలో ప్రతి నెల ఒక్కో థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం" అనే థీమ్‌తో ఈ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమైన ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసుల వాడకాన్ని ప్రజలు మానివేయాలని వాటికి బదులుగా పేపర్, జూట్, క్లాత్ బ్యాగులను వాడాలని రూపానంద రెడ్డి సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , అలాగే చెదారం రోడ్లపై వేయకుండా చెత్త కుండీలలో వేయాలని హితవు పలికారు. ప్లాస్టిక్ రహిత, స్వచ్ఛ రైల్వే కోడూరు సాధనకు ప్రజలందరూ సహకరించాలని ముక్కా రూపానంద రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలోఎంపీడీవో మండల అభివృద్ధి అధికారి మల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివ ,అధికారులు, కూటమి నాయకులు, ఎర్ర బాపు. శంకర్ రెడ్డి, ఓబులవారిపల్లె మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మండల కన్వీనర్ వాసుదేవరెడ్డి, బొమ్మ వరం కమ్మపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు, బత్తిన .వేణుగోపాల్ రెడ్డి, ఎర్రబాపు.వేణుగోపాల్ రెడ్డి, ఎర్ర బాపు. మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి.శేఖర్ రెడ్డి (జె.సి.బి, ల ఓనర్), జనరల్ స్టోర్ యజమాని అమృతాల. సుబ్రమణ్యం యాదవ్, శ్రీనాథం. జగదీశ్వర్ రెడ్డి (జగ్గారెడ్డి), అమృత వారి పల్లి వెంకటేష్, కిరణ్, కాకర్ల వారి పల్లె శివయ్య నాయుడు కార్యకర్తలు, ముక్కా అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పాముదుర్తి లో రూ.1కోటి 79 లక్షలతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



బుక్క పట్నం, జన సముద్రం న్యూస్, మార్చి 15:-రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం పాముదుర్తి లో రూ.1కోటి 79 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.పాముదుర్తి కి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యం ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అందించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి ఉచితంగా ఆయా జబ్బులకు సరిపడే మెడిసిన్ కూడా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో పేదలకు కనీసం వైద్యం కూడా సక్రమంగా అందలేదని అన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా అందించే వైద్యం కూడా ప్రజలు నోచుకోలేక పోయారని,ఇందుకు కారణం అప్పటి ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడమే అన్నారు.వైసిపి ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ పడక వేసిందని,దీంతో పేద ప్రజలు వైద్య సేవల కోసం ప్రవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలైయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కూటమి ప్రభుత్వం లో వైద్య ఆరోగ్యశాఖ కు పెద్ద పీట వేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,గత వైసిపి పాలనలో ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మారడం ఖాయం అన్నారు.ఈ రాష్ట్ర బడ్జెట్ లో ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ ద్వారా బకాయి పడిన నిధులను మంజూరు చేసిన విషయాన్ని మాజీ మంత్రి గుర్తు చేశారు.రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిస్తోందోని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యసేవలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్ గుర్రం పాటి జ్యోతి,మెడికల్ ఆఫీసర్లు జ్యోతి,వెంకట నారాయణ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ మల్లి రెడ్డి,కృష్ణమూర్తి ,గంగాధర్‌నరేష్, ఆంజనేయులు, కిష్టప్ప,శివారెడ్డి, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఈమె ప్రిన్సిపల్ నా లేక కాంట్రాక్టరా...?

**పీఎంశ్రీ నిధులు దుర్వినియోగంపై పలు ఆరోపణలు**

**ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ పేర్లు తెలియని ప్రిన్సిపల్ మేరీ మంజుల**

**వీపీసౌత్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల పాఠశాలలో వెలుగు చూసిన అక్రమాలు**

**ఆరోపణలపై వివరణ అడిగిన విలేకరులకు దురుసుగా సమాధానం చెప్పిన ప్రిన్సిపల్**

**విలేకరులకు, నాయకులకు, విద్యార్థినుల తల్లిదండ్రులకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదంటూ దురుసుగా సమాధానం**

**ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ నియంతృత్వ వైఖరి**



జన సముద్రం న్యూస్( మాచర్ల )

విజయపురిసౌత్, మార్చి15: ఈమె ప్రిన్సిపల్ నా లేక కాంట్రాక్టరా అన్న సందిగ్ధత మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ మేరీ మంజులపై నెలకొంది. స్థానిక పాఠశాలలో పీఎంశ్రీ పథకం క్రింద సుమారు 4 నుంచి 5 లక్షల వరకు నిధులు గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం కేటాయించింది. ఈ క్రమంలో స్థానిక ప్రిన్సిపల్ మేరీ మంజుల ఆ నిధులతో పాఠశాల విద్యార్థినులకు క్రీడా మైదానం పనులను నిర్వహించారు. కాగా ఈ పనులను సదరు ప్రిన్సిపల్ ఎస్ఎంసీ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పేర్లు కూడా తెలియకుండానే సదరు పనులను ప్రిన్సిపల్ పూర్తి చేసిందంటూ ఆమెపై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలో స్థానిక పాఠశాలలో పీఎంశ్రీ నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ పలువురు నుంచి ఆరోపణలు రావడంతో ఈ విషయమై స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ ను విలేకరులు వివరణ కోరారు. వివరణ అడిగేందుకు పాఠశాలకు విలేకరులు వెళ్ళగా ప్రిన్సిపల్ సదరు విలేకరులకు వివరణ ఇవ్వకపోగా ఎంతో దురుసుగా ప్రవర్తించడం గమనార్హం.పీఎంశ్రీ పథకం క్రింద విడుదల అయిన నిధులు ఎంతవరకు ఖర్చు అయ్యాయి..? ఇంకా ఎంత నిధులు విడుదల అవ్వాలని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆమె ఘాటుగా స్పందిస్తూ మీకు చెప్పవలసిన అవసరత నాకు లేదంటూ మండిపడ్డారు. చివరిగా విలేకరులు నిధులు దుర్వినియోగ ఆరోపణలపై మీ వివరణ కావాలని పట్టు పట్టగా మీకు చెప్పాల్సిన అవసరం లేదు ఏమి చేసుకుంటారో చేసుకోమంటూ ఘాటుగా సమాధానం ఇచ్చారు. తక్షణమే సంబంధిత అధికారులు స్థానిక పాఠశాలను యుద్ధ ప్రాతిపదికన సందర్శించి విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.అలాగే జరిగిన నిధుల దుర్వినియోగము,పలు ఆరోపణలపై క్షేత్రస్థాయి విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు. విచారణ అనంతరం విధులు దుర్వినియోగానికి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిపలువురుస్థానికులు,నాయకులు,విద్యార్థినుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## ట్రాక్టర్ తో ఢీకొనడంతో బైకు మృతి



చిట్వేలి,మార్చి 15, జనసముద్రం న్యూస్:చిట్వేలి-రాజంపేట రహదారి పెట్రోల్ బంకు సమీపంలో శనివారం మధ్యాహ్నం 1:30 కు బైక్ ను ట్రాక్టర్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందారు. ఎస్సై రఘురాం తెలిపిన సమాచారం మేరకు తిమ్మయ్య గారి పల్లి గ్రామానికి చెందిన వల్లెం పాపయ్య (40), తండ్రి సుబ్బరాయుడు, చిట్వేలి ఉన్నత పాఠశాలలో తమ బిడ్డ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో పాల్గొని స్వగ్రామానికి వెళుతూ ఉండగాబీ పెనగలూరు మండలం, రాచవారి పల్లి గ్రామానికి చెందిన నువ్వుల నరేష్ (30) తండ్రి రాజా ఏపీ04బికె2431 ఇసుక ట్రాక్టర్ చిట్వేలి కి వస్తూ హీరో హొండా బైక్ ను ఢీ కొనడంతో మృతుడు పాపయ్య తీవ్రంగా గాయపడ్డారన్నారు. చికిత్స నిమిత్తం హుటా హుటిన 108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతూ పాపయ్య మరణించాడని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై రఘురాం తెలిపారు.

## కీ"శే"సూరే హనుమంతరావు, సీతారామాంజనేయులు జ్ఞాపకార్థం

## 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం



జన సముద్రం న్యూస్ కారంపూడి. మార్చ్ 15.
శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో పల్నాడు జిల్లా కారంపూడి పట్టణములోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం కీర్తిశేషులు సూరే హనుమంతరావు, సూరే సీతారామాంజనేయులు జ్ఞాపకార్థం ఈవారం దాతలుగా సూరే నాగేశ్వరి అల్లుళ్ళు కూతుళ్లు కొలిశెట్టి వెంకటరమణ ధర్మపత్ని నాగలక్ష్మి దేవరశెట్టి సైదారావు ధర్మపత్ని లీలావతి సముద్రాల భాను సురేష్ కుమార్ ధర్మపత్ని రమాదేవి గర్రే వెంకట రవీంద్రబాబు ధర్మపత్ని అనురాధ వీరు సహకారం అందించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సూరే గీత, సూరే వెంకటరామమ్మ, కొత్త సత్యవతి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి భవనారి అనంత లక్ష్మి,పల్లా పద్మ కొల్లిపర వెంకట లక్ష్మీ కుమారి గుండా మహేశ్వరి, దేవరకొండ శైలజ, చింతా సుశీల, సూరే ధనలక్ష్మి, చింతల శారద, గుండా కమల కుమారి, ఏచురి లక్ష్మి, భాను తేజ, తదితరులు పాల్గొన్నారు



## మాచర్ల అంబేద్కర్ పార్కులో జరిగిన 91 జయంతి కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 15, మాచర్ల.పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్కులో మానివర్ కాన్షిరాం 91వ జయంతిని శనివారం జరుపుకోవడం జరిగింది. బహుజనులకు రాజ్యాధికారం బహుజనులకు ఒక గుండె ధైర్యాన్ని నింపిన పార్టీ బహుజన సమాజ్ పార్టీ. ఆ పార్టీ వ్యవస్థాపకులు స్మరించుకుంటూ బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే వైసిపి, టీడీపీ ల కు వేస్తే రాదని, మన ఓట్లు మనం వేసుకోవాలి. రెండు పార్టీలు మన బ్రతుకులు మార్చవు. అని మన బ్రతుకులు మనమే మార్చు కోవాలని , వైసిపి వారు పథకాలు అమలు అనే అంశాన్ని ఎత్తి మనలను మళ్ళీ మోసం చేయడానికి సిద్ధమయ్యారు. టీడీపీ అమలు కానీ హామీలు తో గెలిచి పబ్బం గడుపు తున్నారని, వీరి ఇరువురు ఆడే నాటకాలు మనకు తెలియని అన్నాల్లు ఇక మన బ్రతుకులు మరతాయా అని ప్రశ్నించారు, ఓటు అంగడి సరుకు కాదు అని అది మన జీవితాలకు వెలుగు అని చెప్పారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు యాదవ్, టౌన్ ప్రసిడెంట్ జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున చారి, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు



## హసనపర్తి తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు

### - దీక్షలను సందర్శించి తన సంఘీభావాన్ని తెలియజేసిన ఆరెపల్లి పవన్ మాదిగ

జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 15:
ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు మాదిగ పకులాలకు న్యాయం చేయాలి.. ఆరేపల్లి పవన్ మాదిగ. ఎంఎస్పి సీనియర్ నాయకులు అసెంబ్లీ సమావేశాలలో మాదిగల జనాభా దామాష ప్రకారం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను నాలుగు గ్రూపులుగా చేసి ప్రస్తుతం ప్రకటిస్తున్న ఉద్యోగ నియమాకాలలో మాదిగ మరియు ఉప కులాలకు న్యాయం చేయాలని. కాంగ్రెస్ ప్రభుత్వం న్ని డిమాండ్ చేస్తున్నాం దీక్షలకు ఎమ్మార్పీఎస్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పుట్ట రవి మాదిగ సంఘీభావం ప్రకటించారు ఈ దీక్షలో కూర్చున్నవారు ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ. ఎంఎస్పి సీనియర్ నాయకులు నమ్మిండ్ల సూర్యం మాదిగ. ఎం ఎస్ పి మండల కన్వీనర్ మంద వీరస్వామి మాదిగ. బండారి అఖిల్ మాదిగ నమిండ్ల ప్రవీణ్ మాదిగ. బండారి రాము మాదిగ. మాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షులు. దామెర భాగ్య మాదిగ. ఐలయ్య మాదిగ.




## ప్లాస్టిక్ ను నిషేధిద్దాం.పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి15
ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ పిలుపు మేరకుశనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రగడవరం సచివాలయం వద్ద పరిశుద్ధ కార్యక్రమంలో సర్పంచి తమ్ముడు భూపతి టిడిపి జనసేన బిజెపి నాయకులు పంచాయతీ సెక్రటరీ వసంత వాణి వారి సిబ్బంది పాల్గొన్నారు పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో విలీనం కావడానికి 1000 సంవత్సరాలు కాలం పడుతుందని దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రజలు ప్రమాదాన్ని గుర్తించాలన్నారులి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని హితవు పలికారు ప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు

# అత్యంత ప్రధానమైనఆస్థాన పండితుడు లేకపోవడం.

### గత పుష్కర కాలంగా ట్రస్టు బోర్డు లేకపోవడం.

### కార్యనిర్వాహణాధికారికి ఉన్నతాధికారుల సపోర్టు లేకపోవడంతో.

### భద్రాచలం రామాలయం వివాదాస్పదమవుతోంది.



జన సముద్రం న్యూస్.మార్చి15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.
పోకల దమ్మక్క చొరవతో భక్త రామదాసు నిర్మించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కు 400 సంవత్సరాలకు పైగా చరిత్ర గల దేవస్థానంగా ప్రసిద్ధి చెంది దక్షిణ అయోధ్యగా ఖ్యాతి గాంచినది. ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఒడిస్సా, చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు మరియు ఉత్తర భారత%శీ% నుండి కూడా వేల సంఖ్యలో భక్తులు భద్రాచలం వచ్చి సీతారాములను దర్శించుకుంటారు శ్రీరామ నవమికి సీతారాముల కళ్యాణం, ముక్కోటి ఏకాదశికి దశావతార ఉత్సవాలు, పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం, వైకుంఠ ద్వార దర్శనం, ధనుర్మాసం, మొదలగు సందర్భాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి లక్షల సంఖ్యలో భక్తులు భద్రాచలం వస్తారు. వైశాఖ మాసం, హనుమత్ జయంతి, కార్తీకమాసం, మాఘ మాసం, మహాశివరాత్రి మొదలగు పర్వదినాలలో కూడా వేల సంఖ్యలు భక్తులు భద్రాద్రి కి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ విధంగా భద్రాచలం రామాలయం ఆదాయం కోట్ల రూపాయల లోకి చేరింది. సుమారు పుష్కరకాలంగా ట్రస్ట్ బోర్డు లేకపోవడంతో రాజులేని రాజ్యములా సుమారుమూడు3 సంవత్సరాల నుండి అత్యంత ప్రాధాన్యమైన ఆస్థాన పురోహితుడు లేకపోవడంతో, రామాలయంలోఎవరికి వారు పెత్తనం చెలాయిస్తూ తమ ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారు. ఈమధ్య కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి దేవస్థానం అభివృద్ధికి, భక్తులకు తగు సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఒంటరి పోరాటం చేస్తున్నప్పటికీ పై అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తున్నట్లు కనిపించడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. నూతన ప్రభుత్వం వచ్చాక అయినా మార్పులు వస్తాయని ఎదురుచూస్తున్న భక్తులకు నిరాశే ఎదురవుతోంది. వైదిక కమిటీ పేరుతో పెత్తనం చేస్తున్నవారు తమ స్వార్థం కోసం కార్యనిర్వాహణాధికారికి సహకరించడం లేదని వార్తలు వస్తున్నాయి. ఏప్రిల్ 6న శ్రీరామనవమికి7 న పట్టాభిషేకం జరుగుతున్న సందర్భంగా కార్యక్రమాలు మొదలు పెట్టే అంకురార్పణ లోని వివాదం జరగడంతో రామ భక్తులు ఆందోళన చెందుతున్నారు. కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దివ్య క్షేత్రం భద్రాద్రి పై ప్రత్యేకదృష్టి పెట్టి రామాలయ నిర్వహణలో సమూల మార్పులు చేసి శ్రీరామనవమి, శ్రీరామ పట్టాభిషేకం ఉత్సవాలను జయప్రదంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.15)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ప్రభుత్వం వైఫల్యాలు ఎత్తి చూపినందుకే మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు అన్నారు.శనివారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలో పోచంపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని నేపథ్యంతో జగదీశ్వర్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం తీవ్రంగా ఖండిస్తూ,బడ్జెట్ సెక్షన్ పూర్తయ్యేదాకా చేయడం మంచి పద్ధతి కాదని,ప్రజా సమస్యలపై ఘనమెత్తుతున్న ప్రతిపక్ష పార్టీ నేతల గొంతు నొక్కేందుకు రేవంత్ రెడ్డి సర్కారు ప్రయత్నిస్తుందని,ఇచ్చిన హామీలను అసెంబ్లీలో వేదికగా జగదీశ్వర్ రెడ్డి ఎండ గట్టిన వైన్యాన్ని జీర్ణించుకోలేకనే ఆయనను సభ నుండి సస్పెండ్ చేశారని వారు అన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని వారి హెచ్చరించారు.వెంటనే జగదీశ్వర్ రెడ్డిని సభల్లోకి అనుమతి ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి,బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్,మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,ఎంపిటిసిల ఫోరమ్ మాజీ అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,గగనపల్లి పురుషోత్తం రెడ్డి,తంతరఫలి అంజయ్య గౌడ్,కొంతం లింగయ్య గౌడ్,కొంత భాస్కర్ గౌడ్,గుదే శ్రీశైలం,రాపర్తి రామకృష్ణ,ఎండి మిట్టు,మాజీ డైరెక్టర్ చీరా ఐలయ్య,దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సోమరం శంకర్,సోము రమేష్,డబ్బుకారి రాజేశ్వర్, పశ్చిమట్ల వంశి గౌడ్,మునుకుట్ల సత్యనారాయణ గౌడ్,బుయ్య కిషోర్ గౌడ్,అల్వాల కాటం, ఆల్వా లింగారెడ్డి,జక్కి నరసింహ,రాగి జగదీష్,పోట్టినగారి శివ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 15 మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తొంట సావిత్రి గారు ప్రమాదవ శాత్తు చెరువులో పడి మరణించిన విషయం తెలియజేయగా లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారు వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు బియ్యం మరియు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో శంభుని రాజ్ కుమార్ తొంట దుర్గపతి సైదాన మహేందర్ నిమ్మగళ్ళ మల్లేశం బ్యా దరీ సిద్ధరాములు మరియు లీల గ్రూప్ చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి

## టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షుని పరామర్శ

### ఆర్థిక సహాయం అందజేత

జనసముద్రం న్యూస్ : మార్చి 15 (పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి)
మంథని మండలం అడవిసోమన్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి కదారి సాయి చరణ్ మంథని బాలుర గురుకుల పాఠశాల /కళాశాల లో 8వ తరగతి చదువుతున్నాడు. సాయిచరణ్ తండ్రి ఈ నెల 6న అనారోగ్యంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న టీజీపీఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, మంథని పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధు, సహాయ కార్యదర్శి కలువల రమేష్ శనివారం బాధిత కుటుంబాన్ని కలిసి పరమార్శించారు. ఆనంతరం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే శుక్రవారం రోజున మంథని గురుకుల ప్రిన్స్ పాల్, ఉపాధ్యాయులు, 8వ తరగతి ఏ, బి సెక్షన్ ల విద్యార్థులు భాదిత కుటుంబాన్ని కలిసి పరామర్శించి క్వింటాలు బియ్యం, నిత్యావసరసరుకులు అందజేశారు.



## యువ కార్మికుల చేరికలతో బలపడుతున్న సిఐటియు

జనసముద్రం మందమర్రిసింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గత కొన్ని సంవత్సరాలుగా సొంతింటి కల,ఇతర సమస్యల మీద చేస్తున్న ఆందోళన,పోరాటాల ను గమనించిన కార్మికులు చాలా పెద్ద ఎత్తున అన్నిగనుల్లో చేరడం జరుగుతుంది. కే కే - 5 గని ఫిట్ సెక్రటరీ సంకె వెంకటేష్ ఆధ్వర్యంలో యూనియన్ లో చేరిన సూరజ్,నరేందర్ అనే ఇద్దరు యువ కార్మికులను బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి,అల్లి రాజేందర్ లు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఐటీయూ గా సమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నామని, స్ట్రక్చరల్ సమావేశాలు టీబీజీకేఎస్ ఉన్నప్పుడు జరగకపోతే ఎందుకు ప్రశ్నించలేదని ప్రతిపక్షాలను విమర్శిస్తున్న ఏఐటీయూసీ నాయకులు గతంలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచిన రెండు ఏరియాల్లో స్ట్రక్చర్ సమావేశాలు ఎందుకు పెట్టలేదో వారే ఆత్మ విమర్శ చేసుకొని కార్మికులకు చెప్పాలని డిమాండ్ చేశారు.ఏరియాలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ ప్రమోషన్లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, గనులలో జరుగుతున్న ప్రమాదాల తీరుపై అధ్యయనం చేసి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఆదర్శ్, విద్యాసాగర్, కార్మికులు పాల్గొన్నారు.




## సిఓఇ ప్రతిభ కేంద్రంలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణి

### ప్రతీ విద్యార్థి చదివిన చదువును అర్థం చేసుకుని చదవాలి

### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్(జనసముద్రం న్యూస్):తేదీ:15.3.25 రోజున సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం సిఓఈ అలుగునూర్ యందు జరిగిన రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ద్వారా పిల్లలందరూ వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు వీలు కల్పించే మరియు సమాజంలోని పిల్లలందరికీ సమగ్ర సంరక్షణను కూడా అందిచేవిధంగా జిల్లా (ఆర్బిఎస్కె) కళ్ళ పరీక్ష ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు సిఓఈ కళాశాలలో శ్రీ పమేలా సత్పతి, జిల్లా కలెక్టర్ కరీంనగర్ గారి ఆద్వర్యంలో వారి చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు కళ్ళద్దాల(కళ్ళ జోడు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సిఓఇ విద్యార్థులు దేశంలో ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ ద్వారా ముందు స్థాయిలో ఉన్నారని, ఇంకా ఉన్నతంగా ఎదగాలని, ప్రతీ విద్యార్థి చదివిన చదువును అర్థం చేసుకుని చదవాలి అప్పుడే ప్రతీ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ లో రాణిస్తారని, అదేవిదంగా ఉన్నత చదువులకు వెళుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటరమణ, ఏడీఎంఎచ్వో సుజాత, డిఐఈ సాజిదా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, వైద్యాధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భరత్ నగర్ కాలనీలో కార్పొరేటర్ వండాల సతీష్ గౌడ్ పర్యటన



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 16 కూకట్పల్లి ఫతేనగర్ డివిజన్ పరిదిలోని భరత్‌నగర్ కాలనీ, జెపినగర్ ఎస్సీ నగర్ సంక్షేమ సంఘ కమిటీ సభ్యులు, జలమండలి అధికారులు డీజీఎం శివ , మేనేజర్ జెక్కి తో సంయుక్తంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మంచినీటి సమస్య పై కాలనీ వాసులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది,

ఈ సమావేశంలో కాలనీవాసులు కాలనీలో మంచినీరు ప్రెషర్ తక్కువ గా వస్తున్నందున వేసవికాలం కావడంతో బాగా నీటి ఇబ్బంది అవుతుందని కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది కార్పొరేటర్ వెంటనే అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడుతూ తక్షణమే మన డివిజన్ కి రావలసిన నీళ్లు సక్రమంగా వస్తున్నాయా లేదా రాకపోతే పై అధికారులతో చర్చించి మనకు నీరు వచ్చేలాగా చర్యలు తీసుకుంటామని ఖచ్చితంగా ప్రజలకు వేసవిలో కూడా గతంలోలా ఎలాంటి అవాంతరాలు లేకుండా మంచినీరు సరఫరా చేసే బాధ్యత అధికారులపై ఉంది కాబట్టి మీరు కచ్చితంగా దానికి అనుగుణంగా ప్రణాళికలు వేసుకోవాలని ఆదేశించడం జరిగింది అదే విధంగా జెపి నగర్ కాలనీలో 20 ఫీట్ల వరకు మూడు 900 దయావేస్తే మంచి నీటి సమస్య పోతుందని శనివారం నాడు కాలనీవాసులు తెలపడం జరిగింది. ఆ యొక్క పైప్ లైన్లు కూడా రెండు మూడు రోజులలో వేయాలని అధికారులకు సూచించడం జరిగింది అనతరం సమస్యను శాశ్వతంగా పరిష్కరించమని డీ జీ ఎం శివ కి , మేనేజర్ జెక్కి కి కార్పొరేటర్ చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమం లో జెపి నగర్ ఎస్సి నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది,

# బీబీనగర్ లిప్రెసి కాలనీ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించాలి

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.15) జనసముద్రం న్యూస్ బీబీనగర్ లిప్రెసి కాలనీ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఉన్న డంపింగ్ యార్డును ఇక్కడి నుండి వెంటనే తరలించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా లిప్రెసి కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇండ్లకు ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల లిప్రెసి కాలనీ ప్రజలు దుర్వాసనతో అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు.రానున్న కాలంలో నిర్మాణమై ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వచ్చే ప్రజలకు కూడా తీవ్రమైన అసౌకర్యం కలుగనున్నదని అన్నారు.ఇక్కడి




నుండి డంపింగ్ యార్డ్ ను తరలించి,ఈస్ట్ సిటీ లోని సర్వే నెంబర్ 42 లో గల 16 ఎకరాల ప్రభుత్వ భూమిలోకి గాని,పెద్ద కంచెలోకి గాని మార్చాలని సూచించారు.ఇట్టి విషయంపై స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు స్పెషల్ ఆఫీసర్ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని




డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ ఉమర్,ఒవల్దాస్ సతీష్,నాయకులు హరికృష్ణ శ్రవణ్ కుమార్,మామిడి లక్ష్మణ్,కత్తెరచంద్రకళ,మహేష్,పందులసీతమ్మ, అంజలి,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేదోక్తంగా ప్రారంభమైన అష్టలక్ష్మి యాగం అగ్ని ప్రతిష్టా కార్యక్రమం







జనసముద్రం న్యూస్ మార్చి15 బ్యూరో చీఫ్: ప్రముఖ పుణ్య క్షేత్రం భద్రాచలం సమీపంగా ఏపీలో ఉన్న అనన్యవాస సమయంలో సీతారాములు ఉష్ణోదక స్నానం ఆచరించిన ఉష్ణ గుండాల సమీపంలో నేషనల్ హైవే ప్రక్కన శుక్రవారం ప్రారంభమై ఈ నెల 23 వరకూ జరుగనున్న శ్రీ అష్టలక్ష్మి యాగం లో భాగంగా మార్చి 14వ తేదీ శుక్రవారం అగ్ని ప్రతిష్టాకార్యక్రమం వేదోక్తంగా జరిగింది.శ్రీ అష్ట లక్ష్మి పీఠాధిపతి పీతాంబరం రఘునాధాచార్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో భద్రాచలం & వివిధ పుణ్య క్షేత్రాల నుంచి తరలివచ్చిన రుత్వికులచేఅష్టలక్ష్మియాగంశుభప్రదంగామొదలైంది. ఇందులో భాగంగా తొలుత విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం జరిగాయి.

అనంతరం అరణి(చెక్క)తీసుకొని వేద మంత్రాల నడుమ అగ్ని మధనం చేశారు.ప్రజ్వరిల్లిన అగ్ని దేవుని ఆయా గుండాల లో ప్రతిష్టించారు.అలాగే అమ్మవారిమూలమంత్రహవనం,భక్తులచే కృష్ణాష్టకం పఠనం జరిపించారు. అలాగే స్వామి ప్రవచనంలో భాగంగా అగ్ని ప్రతిష్ట వైభవాన్ని స్వామి చక్కగా వివరించారు.

చివరిగా పూర్ణాహుతి,తీర్థ గోష్ఠి తో ఉదయం వేళ కార్యక్రమాలు ముగిశాయి.సాయంకాల యాగశాల ఆరాధనల్లో భాగంగా సామూహిక విష్ణు సహస్ర నామపారాయణం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో యాగం నిర్వాహకులు కొండిశెట్టి నాగేశ్వరావు,గాదె. మాధవరెడ్డి, ఎంపీటీసీ, రామ్ రెడ్డి, యశోదనగేష్, మరియు మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పవిత్ర మైన పుణ్య గోదావరి నదికి ఇవతల వైపు సీతారాముల ఉష్ణగుండాలు గోదావరికి అవతలి వైపు కేదారేశ్వర ద్వాదశజ్యోతిర్లింగ క్షేత్రం గా విరాజిల్లుతున్నది దివ్య క్షేత్రం. ఇటువంటి పవిత్రమైన పుణ్యభూమిలో లోక కళ్యాణం కోసం మార్చి 23వ తేదీ వరకు జరుగుతున్న శ్రీ అష్టలక్ష్మి యాగంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు, సమీపంలో ఉన్న చత్తీస్గడ్, ఒడిస్సా రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అష్టలక్ష్మి దేవతల అనుగ్రహం పొందాలని యాగ నిర్వాహకులు తెలియజేశారు.

# విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరి

- ఘనంగా అక్షయ స్కూల్ గ్రాడ్యుయేట్ డే
- విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి"



చొప్పదండి(జనసముద్రం న్యూస్)

నేటి ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ పీజీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ విద్యావేత్త వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేట్ డే లో ఆయన ముఖ్య వక్తగా అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు సెల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలని టీవీ చూసినట్లయితే వార్తల వరకు మాత్రమే పిల్లలను పరిమితం చేయాలని సూచించారు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సహకరిస్తేనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు గ్రామీణ పాఠశాల లో కార్పొరేట్ దీటుగా విద్యను అందించడం అభినందనీయమని అక్షయ పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా యూకేజీ నుండి మొదటి తరగతికి వెళుతున్న విద్యార్థులకు జ్ఞాపికను అందజేసి వారిని అభినందించారు నర్సరీ నుండి యూకేజీ వరకు విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడిన తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు మాట్లాడుతూ తమ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు కార్పొరేట్ దీటుగా విద్యను అభ్యసించాలని లక్ష్యంతోనే అక్షయ పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రుల సంపూర్ణ సహకారంతోనే మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు పాఠశాల ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# బీసీలకు మద్దతుగా సినీ యాక్టర్ సుమన్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 16 కూకట్‌పల్లి పరిధిలో బిసి ఐక్యవేదిక సమితి అధ్యక్షుడు శనివారం నాడు సినీ నటుడు సుమన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్, సంధన వేణి మహేందర నాథ్ యాదవ్ సౌధాని భూమన్న యాదవ్ బీసీలకు మద్దతుగా అండగా ఉంటానని సినీ హీరో సుమన్ మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని బీసీల బలోపేతానికి నేను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్లో బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పనకై మీ మద్దతు కావాలని కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ మేము సైతం బీసీలకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము బీసీల హక్కులకై పోరాటంలో భాగస్వాములమైతామని అన్నారు నాయకులు టీఎస్ జిఎం టీవీఎస్ రాష్ట్ర సలహాదారి జాతీయ బీసీ కౌన్సిల్ మెంబర్ మహేంద్ర నాథ్ యాదవ్ సర్పంచుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవులు పాల్గొన్నారు

# జైపూర్ మండల లయన్స్ క్లబ్ ఎన్నిక



జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 15:

పేద ప్రజలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు, శనివారం రోజున జైపూర్ మండల కేంద్రంలోని సాగర్ రావు కాంప్లెక్స్ లో జైపూర్ మండల లైన్స్ క్లబ్ ను ఎన్నుకున్నట్టు తెలిపారు, జైపూర్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా చల్లా సత్యనారాయణ రెడ్డి (శివరాం) ప్రధాన కార్యదర్శిగా మంతెన లక్ష్మణ్ (జైపూర్) కోశాధికారి గా మూదం రమేష్ (రామారావు పేట) 34 మందితో పూర్తిస్థాయి లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసినట్టు, లయన్స్ క్లబ్ యొక్క నియమ నిబంధనలను పాటిస్తూ సమాజంలో జీవిస్తున్న పేద ప్రజలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు, సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో తాటి పెల్లి శ్రీనివాస్, గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి, జక్కుల వెంకటేశం, తాటి జైపాల్ గౌడ్, గోనె నరసయ్య, అంబల్ల రవీందర్ రెడ్డి, రిక్కుల లక్ష్మీనారాయణ రెడ్డి, సంతోషం చంద్రశేఖర్, శీలం వెంకటేష్, సొల్లూరి కనకయ్య, రాజబాబు రెడ్డి, కృష్ణమూర్తి, బోయిని సంపత్, గడ్డం రాకేష్ గౌడ్, పాల్గొన్నారు

# హైదర్ నగర్ డివిజన్ పరిధిలో పిఎన్ఆర్ కాంప్లెక్స్ లో వాసన్ ఐ కేర్ సెంటర్ ప్రారంభం





జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 16 కూకట్పల్లి హైదర్ నగర్ పరిధిలో వాసన్ ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలోజరిగిన ఉచిత గ్లూకోమా స్రేనింగ్ కార్యక్రమం క్యాంప్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి ర్యాలీ తీసిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, గ్లకోమ అనేది చాలా ప్రమాదకరం అని, నలభై సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని, అలాంటి వారికోసమే శనివారం నుండి నుండి వాసన్ ఐ కేర్ సంస్థ వారు గ్లకోమా పరీక్షలు అన్ని శాఖల్లో ఈ నెలాఖరు వరకు ఉచితంగా చేయించుకోటానికి అందుబాటులో ఉన్నాయి అని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని చెప్పడం జరిగింది, అలానే వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్లకు, ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇక్కడి ఇన్చార్జి డాక్టర్ రవి కుమార్, గ్లకోమ డాక్టర్ మయూరి తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కు వినతి





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.15) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు సహకరించాలని కోరుతూ మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్ ఆదేశాల మేరకు గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ హనుమంతరావు వినతి పత్రం అందజేశారు.అనంతరం కలెక్టర్ హనుమంతరావు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు – మంగ ప్రవీణ్



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

నిన్న బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. విజయ్ రావు & డాక్టర్ కందుల మధు చేసిన అనుచిత వాక్యాలు సరియైనవి కావు CM రేవంత్ రెడ్డి గారి పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇకనుండి ఊరుకునేది లేదనీ యాదాద్రి భువనగిరి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ టిఆర్ఎస్వి నాయకులని హెచ్చరించారు.

ఇలాంటి వాక్యాలు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సంతోష్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమం లో భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసు రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ ఏడుమేకల మహేష్ యాదవ్, మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగురి బాలకృష్ణ, బట్టు సందీప్,కాకునూరి మహేందర్, మంగ పరుశురాం, అసద్, మాసూద్, ప్రవీణ్ లు పాల్గొన్నారు..

# సూపర్ ఉమెన్ లెజెండ్ అవార్డు అందుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ఇందిరా

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.15) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలో బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వి.ఇందిరా సూపర్ ఉమెన్ లెజెండ్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు అవార్డు ప్రధానం చేశారు.




# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై 25% తగింపు (ల్యాండ్ రెగ్యులర్ స్కీమ్)కల్పిస్తుంది

## –మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.15) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై 25% తగ్గింపు (ల్యాండ్ రెగ్యులర్ స్కీమ్) కల్పిస్తుంది.ఈ పథకం ఓపెన్ ప్లాట్ ఉన్న ప్రతి ఒక్కరు ఈ నెల 31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ మున్సిపల్ కార్యాలయంలో కట్టుకోవాలని ఇందుకోసం ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేసిన 25% రాయితీ పట్టణ ప్రజలను గొప్ప అవకాశం కల్పిస్తునందుకు ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ ప్రజలు అదేవిధంగా విలీనం అయిన గ్రామాలలో కాళీ స్థలం (ఓపెన్ ప్లాట్) ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఘట్కేసర్ మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కోరారు.

# బానోతు మోతిలాల్ నాయక్ జాయింట్ డైరెక్టర్ తెలంగాణ ఆరోగ్యశాఖ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 15
మహబూబాబాద్ పట్టణంలోని శ్రీసత్య లయన్స్ కంటి హాస్పటల్ లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు (వైద్య శిబిరం ) నిర్వహించారు. గ్లకోమా అనేది కంటిలోని ఆప్టిక్ నరానికి నష్టం కలిగించే ఒక కంటి వ్యాధి. ఈ వ్యాధి సంక్రమిస్తే క్రమంగా దృష్టిని కోల్పోయేలా చేస్తుంది. ఇది సాధారణంగా ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు చూపించకపోయినా, తప్పకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకొని జాగ్రత్త వహించాలి.

**గ్లాకోమా సమాచారం / కారణం**

కంటిలోని ద్రవం సరిగా పారుదల కాకపోవడం వలన కంటిలోపల ఒత్తిడి పెరగడం వల్ల ఆప్టిక్ నాడి దెబ్బతింటుంది దానివలన గ్లోకోమా వ్యాధి వ్యాపించి చూపు కోల్పోయే ప్రభావం ఉంటుంది. ఈ వ్యాధికి ప్రారంభ దశలో గ్లోకోమాకు ఎలాంటి లక్షణాలు ఉండకపోవచ్చు కానీ, అది అభివృద్ధి చెందడం మొదలైతే కంటిచూపు మసకబారడం, పరిధియ దృష్టి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనికి నివారణ చికిత్స కంటి చుక్కలు, మందులు, లేజర్ చికిత్స మరియు శస్త్ర చికిత్స ద్వారా గ్లూకోమాను నియంత్రించవచ్చు. కంటికి ఒత్తిడి తగ్గించడం ద్వారా దృష్టిని కాపాడుకోవచ్చు.

**నివారణ పద్ధతులు**

కంటిలో వచ్చే గ్లాకోమా కుటుంబ చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. మధుమేహం, అధిక రక్తపోటు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు గలవారు గ్లోకోమా ప్రమాద గురించి తెలిసి దానికి సంబంధించిన మాత్రలు వేసుకోవాలి. కంటికి సంబంధించిన గాయాలు మరియు కొన్ని మందులు గ్లోకోమాకు కారణం కావచ్చు కాబట్టి వాటిని ఏ విధంగా నియంత్రించాలో పరిసర ప్రాంతాలలో ఉండే డాక్టర్లను సంప్రదించి వాటి నియమ,




నిబంధనలు, నివారణ గురించి తెలుసుకోవాలి. గ్లోకోమా వ్యాధి ఎంత సాధారణంగా అంటే ఇది ఒక సాధారణ కంటి వ్యాధి. ఇది ఆప్టిక్ నరాల దెబ్బ తినడానికి దారితీస్తుంది. అదేవిధంగా కళ్ళ నుంచి మెదడుకు సమాచారం చేరవేసే ఆప్టిక్ నరాల దెబ్బతినవల్ల దృష్టిలోపం ఏర్పడి సరిగ్గా కనిపించదు. దానికి ముందే డాక్టర్ని సంప్రదించి అవగాహనగా తెలుసుకొని చికిత్స చేసుకోవాలి. దృష్టి నష్టం తాత్కాలింగా లేదా శాశ్వతంగా ఉండడం వలన కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బానోత్ మోతిలాల్ నాయక్ ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బానోతు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ గ్లాకోమా అనేది ఎంత సాధారణంగా కంటి చూపును నాశనం చేస్తుందో, బిపి మనిషికి ఏ విధంగా వస్తుందో అదే విధంగా కంటిలోని నరాలని దెబ్బతీస్తుంది. దానివలన చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. దాదాపుగా సమాజంలో 40 సంవత్సరాలు దాటిన వారికి వందలో 40 మందికి, మరియు 80 సంవత్సరాలు దాటిన వారిలో ప్రతి వంద మందిలో 90 మందికి ఈ గ్లాకోమా వ్యాధి వచ్చే ఆస్కారం ఉంటుంది. సుమారు మన తెలంగాణ రాష్ట్రంలో నాలుగు నుంచి ఐదు లక్షల మందికి ఈ వ్యాధి ఉంటుంది. కానీ వారు కంటి పరీక్షలు చేయించుకోకపోవడం వలన వారికి వ్యాధి ఉంది అనే విషయం తెలవదు. ఒక హైదరాబాద్ పట్టణంలోనే లక్ష మంది ఉండొచ్చని అంచనా వేసిన ఆరోగ్యశాఖ. కావున ఈ సందర్భంగా ఈ వారం రోజుల నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈరోజు చివరి రోజు కావడంతో మహబూబాబాద్ జిల్లాలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో కావలసినంత బడ్జెట్ లేకపోవడం వలన స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2006 నుంచి ఆరోగ్యశాఖనందు జాయింట్ డైరెక్టర్గా కొనసాగుతూ రాష్ట్రమంతా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాను. ఇంకా 3 నెలలలో నా పదవీ విరమణ కార్యక్రమం ఉంటుంది ఈ సందర్భంగా మహబూబాబాద్ లో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఇన్ని సంవత్సరాల నా ఉద్యోగ సమయంలో మహబూబాబాద్ కి ఏదో చేయాలనే తపనతోనే ఉండేవాడిని, ఆ అవకాశం మహబూబాబాద్ జిల్లాలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధారావత్ రెడ్డి ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బానోత్ మోతిలాల్ నాయక్ ని కంటి హాస్పిటల్ యాజమాన్యం, మేనేజింగ్ డైరెక్టర్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో మోతిలాల్ నాయక్ ని సన్మానించడం జరిగింది. ఈ గ్లోకోమా అవగాహన సదస్సు కార్యక్రమంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ డాక్టర్ కవిత, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, పిఆర్ఓ మోహన్ నాయక్, కంటి సహాయ వైద్యులు బానోతు లక్ష్మణ్, ఆంగోతు అఖిల్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, ఏఎన్ఎం దివ్య, సానియా, గణేష్,గ్లాకోమావ్యాధిగ్రస్తులుతదితరులుపాల్గొన్నారు

# మున్సిపాలిటీ సీనియర్ అసిస్టెంట్ ఎస్. కృష్ణయ్య మృతి పట్ల కమిషనర్,పలువురు సంతాపం.

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మార్చి 15
మహబూబాబాద్ పట్టణ పరిధిలో పురపాలక సంఘం సీనియర్ అసిస్టెంట్ సుంకు కృష్ణయ్య (57) అనారోగ్యంతో గురి కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి నందుచికిత్స అందిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు కలరు. హైదరాబాదు నుండి ఆయన స్వగ్రామమైన మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలోని ఆయన స్వగృహం న కు వచ్చారు ఆయన భౌతికాయాన్ని శనివారం తీసుకొచ్చారు. మరణ వార్త తెలియగానే ఆయన స్వగృహమునకు వెళ్లి ఆయన భౌతికయంపై, మహబూబాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ నోముల రవీందర్ యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. కృష్ణయ్య భౌతికాయంపై పూలమా లాలను వేసి నివాళులర్పించిన వారిలో టి. పి. ఎస్. ప్రవీణ్ బాబు, అకౌంటెంట్ ఎల్.కుమార్, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగులసెంట్రల్ ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన



కార్యదర్శి సింగు రమేష్, మహబూబాబాద్ మున్సిపల్ వివిధ శాఖల ఉద్యోగుల ప్రతీ నిధులు రామంచ సుధాకర్, కాంపల్లి శ్రీనివాస్, మంచాల నాగేశ్వరరావు, ఆరెల్లి శ్రీనివాస్, లింగాల విజయ్, ఆరెపు మమ్ముట్టి, లత, శివారావు, కడారి రామస్వామి, లక్ష్మి, రూపవతి, సరూప, తప్పట్ల శ్రీకాంత్, పుష్ప రాజ్, మధుసూదన్, యుగంధర్, తల్లు, శ్రీనివాస్, ప్రియాంక తదితరులు పాల్గొని కృష్ణయ్య మృతికి సంతాపాన్ని తెలిపి, ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**- పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు**
**- ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు 9492585375,**

మాహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి.15
మహాబూబబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. శనివారం నాడు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ , సంబందిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (46) సెంటర్లలో బాయ్స్ (4189), గర్ల్స్ (4005), మొత్తం (8194) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు.
అలాగే ఎక్కడా కూడా మాస్ కపింగ్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాలవద్దఉన్నజిరాక్స్సెంటర్లను మూసివేయాలన్నారు. అలాగే 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్ లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకువచ్చేవిధంగాబస్సులసౌకర్యంకల్పించాలన్నారు . తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.
హాల్ టికెట్ల డౌన్లోడ్ విషయం, సెంటర్ల వివరాలు తదితర అంశాల కోసం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,
నెంబర్, 9492585375, లకు సంప్రదించాలని సూచించారు,
ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీఒ గణేష్, డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, . డిపి.ఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, మహబూబాబాద్, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, రవీందర్,డిపోస్టల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురై చనిపోయిన ఉపాధి కూలీలకు 25 లక్షల రూపాయ ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**- ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 15)
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:- ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయిన రామన్నపేటకు చెందిన శ్యామల లింగమ్మ,రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వడదెబ్బతో చనిపోయిన కార్మికులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డి.ఆర్.డి.ఏ పిడి నాగిరెడ్డికి మెమోరాండం ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా యాదగిరి,నర్సింహులు మాట్లాడుతూ జిల్లాలో వందలాది మంది వ్యవసాయ కూలీలు,పేదలు నూతన ఆర్థిక విధానాల ఫలితంగా వ్యవసాయంలో వచ్చిన మార్పుల ఫలితంగా రోజురోజుకు వ్యవసాయంలో పని దినాలు తగ్గిపోవడం వల్ల




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. ఆనాడు అనేక పోరాటాల ఫలితంగా ఎలాంటి చదువు లేని,శిక్షణ లేని గ్రామీణ పేదల కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారని తెలియజేశారు. కానీ గత పది సంవత్సరాల నుంచి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంలో కొత్త కొత్త నిబంధనలు తెచ్చి కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు. రోజు 200 నుంచి 300 రూపాయలకు కూలీ చేసే కూలీలను రెండు సార్లు ఫోటో దింపి ఆన్లైన్లో పంపిస్తేనే డబ్బులు ఇస్తామని జీవో తేవడం ఎట్లా కరక్ట్ అని ప్రశ్నించారు. చట్టం వచ్చినప్పుడు కార్మికులందరికీ తాగడానికి మంచి నీళ్లు,నీడ కోసం టెంట్, పని ప్రదేశంలో గాయపడితే ప్రథమ చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు,చేసిన పనికి రోజు ఎంత కూలీ వస్తుందో తెలియడానికి ప్లే సిప్పు ఇచ్చేవారని అన్నారు. కానీ మోడీ ప్రభుత్వం వాటన్నిటికీ మంగళం పాడి కూలీలను ఇబ్బందుల పాలు చేస్తుందని అన్నారు. దీంతో కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో ప్రమాదాల గురై చనిపోయిన వారికి 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు జాతీయ ఉపాధి కార్మికులకు కూడా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,పని ప్రదేశంలో నీడ కోసం టెంట్ వేసి తాగడానికి మంచినీరు అందించాలని,ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు ఏర్పాటుచేసి వడదెబ్బకు గురి కాకుండా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు కూలీలకు రోజువారిగాఅందించాలనిఅందించాలని,కార్మికులం దరికీ నూతన పనిముట్లు ఇవ్వాలని,ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయమే పని ప్రారంభించి 11 లోపు ముగించాలని,చేసిన పనికి వారం వారము వేతనము చెల్లించాలని,కనీస కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలని,సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని యాదగిరి, నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్,జిల్లా కమిటీ సభ్యులుకొండపురంయాదగిరి,కటికలరామచంద్రం, జిల్లా నాయకులు కొండ అశోక్,వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ పై హుజురాబాద్ లో నిరసన కార్యక్రమం

జనసముద్రం న్యూస్:(మార్చి 15) హుజురాబాద్.
బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ పై శనివారం హుజురాబాద్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డు పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజల పక్షాన మాట్లాడడమే జగదీశ్వర్ రెడ్డి చేసిన తప్పు అంటూ ఆయన ధ్వజమెత్తాడు. ప్రభుత్వం ఆలంబిస్తున్న విధానాలు సరిగా లేవని ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీస్తే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. కాంట్రాక్టర్ల కమిషన్ల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని పేద ప్రజల బాగోగులు అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు గడుస్తున్నప్పటికీ వారు ఇచ్చిన 6 గ్యారంటీలు మాత్రం అమలు కావడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తెలంగాణ ప్రజలు ఆసహనంగా ఉన్నారని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఇక రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో



ఉంటూ ప్రభుత్వాన్ని ఎండ గడతామన్నారు. ప్రజల తరఫున మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక-శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్,మండల అధ్యక్షుడు ఐలయ్య,కౌన్సిల్లు తాళ్లపల్లి శ్రీనివాస్,ఉమామహేశ్వర్, కేసురెడ్డి లావణ్య,ముక్క రమేష్ లతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు సన్మానం

జనసముద్రం న్యూస్:(మార్చి 15) హుజురాబాద్.
నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు ఎమ్మార్పీఎస్,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో సన్మానించడం జరిగింది.
ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు కాయిత రాములు,కామని రవీందర్ లు మాట్లాడుతూ
తమపై నమ్మకం ఉంచి గెలిపించిన జర్నలిస్టుల సమస్యలసాధనకోసంఎల్లవేళలాపోరాడుతామన్నారు.
ముఖ్యంగా నివేషశన స్థలాల పూర్తిస్థాయి సాధన కోసం తాము శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తామని, ఇళ్ల సమస్య పరిష్కారం కోసం త్వరలోనే కార్యాచరణ చేపడతామని అన్నారు. తమ ఇళ్ల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్పీఎస్,కాంగ్రెస్ పార్టీ



నాయకులు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ప్రజాసమస్యలపైకూడాఎప్పటికప్పుడుస్పందించడాని కి ప్రెస్ క్లబ్ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై తమ కలం ఎప్పుడు ప్రశ్నించే గొంతుకలానేఉంటుందన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. భవిష్యత్తులో జర్నలిజంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని,ప్రజాస్వామ్యంలో నాలుగోస్తంభమైనజర్నలిజంవల్లపేద,దళిత,బహుజన లకు న్యాయాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రాపు రామచంద్రం,మారపల్లి శ్రీనివాస్, తునికి వసంత్,కాంగ్రెస్ పార్టీ మహిళా మండలాధ్యక్షురాలు పుల్ల రాధ,పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, సొల్లు సునీత,మొలుగు రాద,ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు ఎర్ర రవీందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తడకమళ్ళశేఖర్,ఎమ్మార్పీఎస్నాయకులు మొలుగూరి ప్రభాకర్,రుద్రారపు రవితేజ,మోరె సతీష్, అందాసి నారాయణ,మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి కొరత బోరు బావివేయించిన ఎమ్మెల్యే



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -
భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామము లో నీటి కొరత తీర్చుటకు భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి బోరు బావి వేయించారు. ఈ కార్యక్రమము లో వాడపర్తి తాజా మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు ఎర్ర మహేష్,షేక్శనూర్ బాబా,మెడబోయిన నరసింహ,రాజా శేఖర్,షేక్ జహంగీర్,మహేష్ పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం16 మార్చి,2025

# అఖిలభారత రైతు కూలీ సంఘం.(ఏఐకేఎంఎస్ )

## 3వ, జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 15




మహబూబాబాద్జిల్లాకేంద్రంలో సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ నాయకులు వాల్పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. సంఘం జాతీయ నాయకురాలు కామ్రేడ్ ధాన్య అధ్యక్షతన మార్చి 21 నుండి 23 వరకు మహారాష్ట్ర నాందేడ్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సనప పొమ్మన్న అన్నారు.
దేశంలో బిజెపి మోడీ సర్కార్ నిరంకుశ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చింది.
ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న రైతాంగాన్ని నిర్బంధిస్తున్నది. చాలామంది రైతన్నల చావుకు కారణమైంది. ఈ నల్ల చట్టాలు రైతుల మెడపై వేలాడే కత్తి లాంటిది. రైతు పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతాంగానికి సబ్సిడీలు, వ్యవసాయ రంగానికి మౌలిక వసతులు, సరైన మార్కెట్ వ్యవస్థ అసలే లేదు. వ్యవసాయ నల్ల చట్టాల కుట్ర ద్వారా బహుళ జాతి కంపెనీలకు, ఆదాని, అంబానీ, వేదాంత, జిందాల్ లాంటి వాళ్లకు వ్యవసాయాన్ని కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నది. ఈ కుట్రను రైతాంగమంతా తిప్పి కొట్టాలని పొమ్మన్న పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుత ఈ వేసంగి సీజన్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నవి. రైతాంగం దిక్కుతోచని స్థితిలో పంటలను పశువులతో మేపుచున్నది. ప్రాజెక్టుల నీళ్లు విడుదల చేస్తున్నామని చెప్పినా, అవి అరకొరగానే ఉన్నాయి. చాలా చోట్ల పంటలు ఎండిపోతున్నాయి. కావున తక్షణమే పంటలను కాపాడి, రైతాంగానికి సబ్సిడీలు పునరుద్ధరించి, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు రేట్లు కల్పించి, వ్యవసాయాన్ని ఆదుకొని, రైతాంగాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, కే భాస్కర్ రెడ్డి, పాపారావు, మల్లయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలి,

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె వీరబ్రహ్మాచారి,



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 15

మహబూబాబాద్జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సాగునీరు అందించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి అన్నారు,
అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లో వ్యవసాయ, సాగునీటిపారుదలశాఖ అధికారులతో కలిసి సాగునీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి సరఫరా కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు,
కొన్ని కొన్ని చోట్ల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు,
జిల్లాలోని కెనాల్స్,బోర్ వెల్స్, ఇతర సాగునీటి వనరులను సంరక్షించాలని, సాగునీరు సరఫరా లో రైతులకు రైతులకు మధ్య కొన్నిచోట్ల ఘర్షణలు జరుగుతున్నాయని అలాంటి సంఘటనలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు,
ప్రస్తుతం జిల్లాలో సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేవని రానున్న రోజుల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక బృందాలు నిత్యం అందుబాటు ఉంటు వాటర్ సోర్సెస్లను పరిశీలిస్తూఉండాలని సూచించారు,
ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఎస్ఈ స్వర్గం నరసింహారావు, ఇరిగేషన్ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంతర జిల్లా నేరస్తుడు పూన్నేం. రాజు అరెస్ట్,

## వివిధ జిల్లాలో 11 కేసు లలో ని 108 గ్రాముల బంగారం స్వాధీనం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 15




మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతిరావు మాట్లాడుతూ మధ్యాహ్నం 01 గంటల సమయంన సిసిఎస్ ఇన్స్పెక్టర్ హతిరం మరియు వారి సిబ్బంది ఎస్ఐ తాహెర్ బాబా, ఎస్సై , ఎస్సై గోపి మరియు కురవి పోలీస్ స్టేషన్ ఎస్సై గంద్రాతి సతీష్ లు కురవి ఏరియా లో పెట్రోలింగ్ చేయుచుండగా కురవి బస్టాండ్ దగ్గర ఒక వ్యక్తి అనుమానస్పదం గా కనిపించి అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అతను పగటి పూట ఇళ్లలో దొంగతనాలు చేయు వ్యక్తి పున్నెం రాజు తండ్రి పేరు ముత్తయ్య, 35 సంవత్సరాలు అడ్రస్ మాదారం గ్రామం, కారేపల్లి మండలం అని తెలిసి విచారించగ అతను జులై, 2024 సంవత్సర నుండి మార్చ్, 2025 వరకు చేసిన చోరీలు చెపుతు
1)కురవి పోలీస్ స్టేషన్ తేజవత్ తండా, కంచర్లగూడెం లో- 01
2)కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, ఖమ్మం లో- 05 దొంగతనాలు,
3)కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, ఖమ్మం లో -03 దొంగతనాలు,
టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధి , భద్రాద్రి కొత్తగూడెం లో -02 దొంగతనాలు, అన్ని కలిపి మొత్తం చేసిన 11 దొంగతనాలు, 11 కేసు లు ఒప్పుకోగా అతని నుండి 108 గ్రాముల బంగారం జప్తు చేయడమైంది. అంతర జిల్లా దొంగ ని పట్టుకొని ఇన్ని కేసు లను చెందించిన సి సి ఎస్ ఇన్స్పెక్టర్ హతిరం , ఎస్ఐ తాహెర్ బాబా, ఎస్సై గంద్రాతి సతీష్, ఎస్సై గోపి మరియు సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాధ్ కేకన్ ఐపిఎస్ మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు అభినంధించి వారికీ రివార్డ్స్ అందచేశారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(మార్చి. 15)జనసముద్రం న్యూస్
పోచారం మున్సిపాలిటీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు నిర్వహించే ఉపవాసాల్లో ఇఫ్తార్ విందులో మతసామరస్యానికి ప్రతీక అని వజ్రేష్ యాదవ్ అన్నారు.

# ఎంపీటీసీ నిధుల ద్వారా బాడీ ఫ్రిజర్ అందించిన కట్టెకోల తార లక్ష్మణ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):



చొప్పదండి మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ ఎంపీటీసీ నిధులు రూ. 1లక్ష కేటాయించి కొనుగోలు చేసిన బాడీ ఫ్రిజర్ ను గ్రామ పంచాయతికి అందించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డితో కలసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీ పరిధిలోని కాట్నపల్లి, మల్లన్న పల్లి, సాంబయ్య పల్లి, కోనేరు పల్లి గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. నాలుగు గ్రామాల ప్రజల తరుపున ఎంపీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వరూప, బీజేపీ గన్ను నరసింహ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, చుప్ప చంద్రయ్య, గన్ను దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులపై ప్రభుత్వ హామీల అమలు ఎప్పుడు?

## జిల్లా అధ్యక్షులు బలాస్టి .రమేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 15




మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల కార్యకర్తల సమావేశము స్థానిక టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు వై. యాకయ్య అధ్యక్షతన జరిగినది .
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాస్టి .రమేష్ మాట్లాడుతూ మార్చి 2024 నుండి నేటి వరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్ జిఐఎస్. ఎస్ జి ఎల్ ఐ.మరియు జెడ్పి జిపిఎఫ్. తుది చెల్లింపులు లీవ్ ఎన్కాష్మెంట్ ద్వారా రావలసిన చెల్లింపులు ఇంతవరకు వారికి అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు బిల్లులు మాకు చెల్లించండని హైకోర్టును ఆశ్రయించడం దురదృష్టకరమన్నారు. గెలుపొందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పెండింగ్ బిల్స్ ఇప్పించాల న్నారు. అదేవిధంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగి జెడ్పి జిపిఎఫ్ సెక్షన్లు వివిధ జిల్లాలకు మారిన తర్వాత కుమార్తె వివాహం కోసం గాని గృహ నిర్మాణం కోసం గానీ ఆరోగ్య విషయంలో గాని జెడ్పి జిపిఎఫ్ లోన్, పార్ట్ ఫైనల్ మ రియు టీఎస్జిఎల్ఐ లోన్ అప్లై చేసుకున్న ఉద్యోగులకు ఒక్క నయా పైసా చెల్లించకపోవడం వారు దాచుకున్న డబ్బుపై వారికి అధికారం లేకుండా చేస్తున్నారని వాపోయారు
ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల మొత్తం పదివేల కోట్లు ఉందని దానిని ఈ మార్చి నెల నాటికి చెల్లిస్తామని తెలియజేశారు. వారు తెలిపిన ప్రకారంగా అట్టి పెండింగ్ బిల్లుల చెల్లింపులు చెల్లించి ఉపాధ్యాయ ఉద్యోగులను ఆదుకోవాలని అన్నారు లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తారని తెలిపారు
ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సైదులు పాషా మండల కమిటీ సభ్యులు కే పద్మావతి, బిక్షపతి కోరె.నవీన్ జంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు కార్మిక సంఘం విఫలం

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 15:
సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని హెచ్ ఎం ఎస్ యూనియన్ నాయకులు అన్నారు, జైపూర్ మండలంలోని ఇందారం వన్ ఎ, ఐ కే ఓ సి పి, నీ శనివారం రోజున సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి, సింగరేణి గనులలో అధికారుల పర్యవేక్షణ లేక తరచూ ప్రమాదాలు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, కార్మికులు హాజరై మాస్టర్ నమోదు చేసుకున్న వెంటనే గనిలోకి వెళ్లాలని అధికారులు తొందర పెడుతున్నట్టు, మ్యాన్ రైటింగ్ సిస్టంను ఉదయం 8:30 వరకు నిలిపివేస్తున్నట్టు తర్వాత విధులకు వచ్చిన కార్మికులను కాలినడకన పనిస్థలాలకు వెళ్తున్నారని, అధికారుల విషయానికి వచ్చేసరికి 11:30 గంటల తర్వాత నిదానంగా ఒక అధికారి తర్వాత ఒక అధికారి మ్యాన్ రైడింగ్ ద్వారా పని ప్రదేశాల వద్దకు వెళ్లి గంటల వ్యవధిలోనే ప్రత్యేక బోగీలు ఏర్పాటు చేసుకొని పైకి వస్తున్నారని, కార్మికులు విషయానికి వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత మ్యాన్ రైటింగ్ ప్రారంభించడంతో పైకి వచ్చేసరికి చాలా సమయం అవుతుంది అని, మ్యాన్ రైటింగ్ సిస్టం నెమ్మదిగా నడుస్తుండడం వల్ల కార్మికులు సరైనసమయంలో గని పైకి చేరుకోలేకపోతున్నారని, ఈ మధ్యకాలంలో ప్రమాదానికి గురైన అంగాల రాజయ్య అనే సపోర్ట్ మెన్, కార్మికుడి పైన ఐదు ఫీట్ల మందంగాల బండ పడి మూడు చోట్ల కాలు విరుగగా కేవలం స్లిప్ అండ్ ఫిల్ డౌన్ అని తప్పుడు రిపోర్టు అధికారులు రాయడం వల్ల హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు ప్రశ్నించడంతో రెండోసారి కూడా సవరణ చేస్తున్నామని చెప్పి చిన్న బొగ్గు పెళ్ల మాత్రమే కార్మికుడిపై పడ్డదని మరోసారి తప్పుడు రిపోర్టు రాయడం జరిగిందని, గనులలో ఇంతటి సమస్యలు జరుగుతున్న కార్మికులు ఓటు వేసి గెలిపించిన గుర్తింపు సంఘం యాజమాన్యం కు తొత్తుగా మారడం వల్ల కార్మికులు కు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కార్మికులు జరుగుతున్న వాస్తవాలను గ్రహించి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులను నిలదీయాలని , రెండోసారి తప్పుడు రిపోర్టు రాసిన అధికారులపై సింగరేణి యాజమాన్యం కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్, వి అనిల్ రెడ్డి, హెచ్ఎంఎస్ నాయకులు, దుర్గం వెంకటేశ్వర్లు, మీసా కొమురయ్య, దుర్గం లక్ష్మణ్, పులి రాజేందర్, ఎర్రం శెట్టి సాయి, జి లక్ష్మణ్ కుమార్, పాల్గొన్నారు






# సర్వే నెంబర్ 252 లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన 36 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలి







**- రావుల కిష్టయ్య ఇంటి నుండి వడ్డబోయిన స్వామి ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**

యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి. 15) జనసముద్రం న్యూస్
భువనగిరి మండలం చీమలకొండూరు గ్రామంలో ఆనాటి ప్రభుత్వం ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు సర్వేనెంబర్ 252 లో 36 ప్లాట్లు ఇచ్చారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల కింద ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రధానంగా కొత్త ఇండ్లలో రావుల కిష్టయ్య ఇంటి నుండి వడ్డెబోయిన స్వామి ఇంటి వరకు వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేసి ప్రజలకు నడవడానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. శనివారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా సిపిఎం చీమలకొండూరు శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ 1999లో ఆనాటి ప్రభుత్వం సర్వేనెంబర్ 252లోని రెండు ఎకరాల భూమిని 36 మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తే పేదలు నేటికి ఆర్థిక స్తోమత బాగాలేక కట్టుకునే పరిస్థితి లేక ఆ ప్లాట్ లలో ఇల్లు నిర్మాణం చేసుకోలేకపోయారని అన్నారు. గత ప్రభుత్వము డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి 10 సంవత్సరాలు కాలం ఎల్లదీశాదని అన్నారు. మరి ఈ ప్రభుత్వం అన్నా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని చెప్తున్న పరిస్థితులలో ఆ ప్లాట్లు ఉన్న ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ బాధ్యత తీసుకొని ఆ ప్లాట్లలల్లో పెరిగిన కంపచెట్లను తొలగించి సాఫ్ చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త కాలనీలో సీసీ రోడ్డు లేక అవార్డులో30కుటుంబాలు గత 25 సంవత్సరాలుగా బాధపడుతుంటే ఎందుకు పాలకులు పట్టించుకోరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రావుల కృష్ణయ్య ఇంటి నుండి వడ్డెబోయిన స్వామి ఇంటి వరకు సిసి రోడ్డు లేకపోవడంతో పాములు,తేళ్లు,పురుగు బూసి వచ్చి ప్రజలు ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం చేయాలని వీటి సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో ప్రజలు పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,శాఖ కార్యదర్శిబోడఆంజనేయులు,సిపిఎంనాయకులు,గ్రామప్రజలుపల్లెర్లవినోద్,నార్కాడపు గోపాల్,జంగంపల్లి రాములు,నార్కాడపుస్వామి,పల్లెర్లపెద్దఅంజయ్య,ఎలిమినేటి అయియ్య,పల్లెర్ల పెద్ద స్వామి,దప్పు పోచమ్మ,పల్లెర్లస్వామి,లాలయ్య,అంజయ్య,లింగయ్య, శ్రీనివాసు,మల్లమ్మ,భారతమ్మ,జానమ్మ,పద్మ,రాంనర్సమ్మ,అంజమ్మ,జంగంపల్లి రాములు,ఎలిమినేటి ఐలయ్య,కిషన్,స్వామి,రమేష్,సాయమ్మ,సుగుణ,లక్ష్మి, మాతమ్మ,శంకరమ్మ,శ్రీశైలం,సుగుణ,పద్మ,శ్రీనివాస్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
Janasamudram News
www.janasamudram.com
www.epaper.janasamudram.com
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136

# గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోట ను విజయవంతం చేయండి:

## బోడ రమేష్ నాయక్ ,తేజావత్ జైల్ సింగ్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 15

మహబూబాబాద్ జిల్లా సీరియల్ మండలం తేజావత్ జైల్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో రేకుల తండా గ్రామపంచాయతీలో జరిగిన సమావేశంలో ఈనెల 29 న మానుకోటలో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే చలో మానుకోట సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని



అన్నారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి తండాల, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియం ను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తేజావత్ మల్సూర్ నాయక్ తేజావత్ ప్రసాద్ నాయక్ నెహ్రూ నాయక్ తేజావత్ సామా నాయక్ తేజావత్ నామా నాయక్ తేజావత్ విజయ్ నాయక్ తేజావత్ ధ్వల్లి తేజావత్ సోనియా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ పై నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం. బిఆర్ఎస్ నాయకులు

జనసముద్రం న్యూస్ మార్చి 16

ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకుంట్ల జగదీశ్ రెడ్డి గారి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన ర్యాలీ మరియు బస్టాండ్ వద్ద సిఎం రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై ధర్నా మరియు నిరసన ర్యాలీ ,దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తెలంగాణ ప్రజల పక్షాన ప్రజా గొంతుకై తనదైన శైలిలో రైతుల కోసం తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి గలం విప్పుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని జగదీశ్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని,
స్పీకర్ గారి పట్ల సీనియర్ శాసనసభ్యుడైన జగదీశ్ రెడ్డి గారు అమర్యాదగా ప్రవర్తించలేదు.
సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరపున వివరణ కానీ, సస్పెన్షన్‌కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి గారి వివరణ కానీ





తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది.
సస్పెన్షన్‌పైనిర్ణయాన్నిపునఃపరిశీలించి,ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్,PACS చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, పట్టణ ఎడ్ల సత్తి రెడ్డి,మాజీ జడ్పీటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి ,నీల ఓం ప్రకాష్,అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ర్యాకలశ్రీనివాస్,చింతాంమల్లికార్జున్, ఇటబోయినా గోపాల్,తుమ్మల పాండు, సిరిపంగా సుభాష్, అందే శంకర్, బాబులు, అంజాద్,కటిక జంగయ్య, నక్కల చిరంజీవి యాదవ్,వీరేశ్ యాదవ్,సురేష్ యాదవ్,తడురి భిక్షపతి,రత్నపురం పద్మ,సింగిరెడ్డి నర్సిరెడ్డి, వెల్దుర్తి రఘునందన్,బర్రె రమేష్, ఏనబోయిన జహంగీర్, పెంట నితీష్ ,బురుగు లక్ష్మ రెడ్డి,సావర్కర్ వెంకటేశ్,,సిల్వర్ మధు,పల్లపాటిరవికుమార్,కుశంగలజంగయ్య, శ్రీశైలం,శగంటినరసింహ,రహీమ్,నిలగొండ శివ,మోత్కుపల్లిఅజయ్,హెరేకర్నాగరాజు,ఇస్మాయిల్,దర్గాయి గణేష్,అమీర్, హరికిషన్, BRS పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వాళ్లపూ విజయ్, దండ బోయిన బాలరాజు, దోసపాటి హరీష్, ఇర్ఫాన్,మోతే మనోహర్,నాగారం నరేష్, వెంకటేష్ ,ఆనంద్, తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఆర్ఐ ను ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

## రెవిన్యూ సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసుకున్న లక్ష్మణ్ విమర్శలకు తావులేని అధికారిగా గుర్తింపు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, మార్చి 15:

గత కొన్ని సంవత్సరాలుగా తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై నేలకొండపల్లి మండలానికి వెళు_న్న గూగులోతు లక్ష్మణ్ ను మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో మండల రేషన్ డీలర్లు సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సభకు మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, మండల అభివృద్ధి అధికారి రురావత్ రమాదేవి, ఎస్సై కడగండ్ల మధుబాబు, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్గా 4సంవత్సరాల 5 నెలల 20 రోజుల పాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న గూగులోత్ లక్ష్మణ్ వారి సతీమణి విజయకి మండల ప్రెస్ క్లబ్ 1 సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస రాథోడ్ మాట్లాడుతూ... వృత్తిని అంకితభావంతో నిర్వహించి, విమర్శలకు తావు లేకుండా అందరి మన్నలను పొందడం కొందరి అధికారులకే సాధ్యమవుతుందని ఆకోవలోకే గుగులోతు లక్ష్మణ్ వస్తారన్నారు, విద్యార్థులకు ఏ విధమైన సర్టిఫికెట్ల అవసరమైన



జాప్యం చేయకుండా వారికి అందించేందుకు లక్ష్మణ్ ఎంతో కృషి చేసేవారని వారి సేవలను కొనియాడారు, వారి భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రి మాట్లాడుతూ బోనకల్ మండలానికి మొదట ఏ అధికారి రావాలన్న కొంత భయపడతారని అందుకు కారణం మండలంలో గల రాజకీయ పార్టీల పోరాటాలు, అవి కొంత మేరకు నిజమే అయినా కానీ ఈ మండలానికి వచ్చిన అధికారి మండలం విడిచి వెళ్లాలంటే బాధతో వెళ్తారని ఆ విధంగా మండల నాయకులు పనిచేసే అధికారులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని, పనిచేయని వారిని చేసేలా చేస్తారని అన్నారు. ఆర్ఐ లక్ష్మణ్ సుదీర్ఘకాలంగా రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కరించడం కోసం మీడియా ఆయన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే దిశ పనిచేసేవారని అన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు బదిలీపై వెళ్తున్న ఆర్ ఐ లక్ష్మణ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంద సత్యానందం, షేక్ బాజీ షరీఫ్, యంగళ గౌతం, నాగటి రాజశేఖర్, మాగి ముఖేష్ తదితరులు ఉన్నారు.

# మహిళా కాంగ్రెస్ గ్రామీణ బూత్ స్థాయిలో మెంబర్షిప్ బలోపేతం చేయాలని

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో సమీక్ష సమావేశం.

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ హైదరాబాద్ గాంధీభవన్ నుండి కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు మహిళ విభాగం రాష్ట్ర కమిటీ ఆఫీస్ బేరర్స్ మన గంగరి సునీత మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ గోవిందమ్మ అలియాస్ జ్యోతి అదేవిధంగా మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి చెరుకు సుమలత గార్లు తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా మరియు జగిత్యాల జిల్లా మరియు భూపాలపల్లి జిల్లాలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షుల పని విధానము మెంబర్షిప్ బలోపేతము మరియు కమిటీల నిర్మాణము అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మహిళల కోసం చేపడుతున్న మహిళా సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ఏ విధంగా చేరుతున్నాయని పర్యవేక్షించడానికి ఇన్చార్జి కమిటీ జిల్లా అధ్యక్షులతో మీటింగ్ ఏర్పాటు చేసి మెంబర్షిప్ విషయాలు అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం



జాతీయ అధ్యక్షురాలు అలకలాంబ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగము గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయుటకు రాష్ట్ర స్థాయిలో కమిటీని బలోపేతం చేసి జిల్లాస్థాయిలో కమిటీలను వేయాలని అదేవిధంగా గ్రామస్థాయిలో కమిటీలను బలపరచాలని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న మహిళా అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో జిల్లా అధ్యక్షులు తీసుకెళ్లాలని రాష్ట్రస్థాయి బృందము వివరించడం జరిగింది.

# సీఎం రేవంత్ రెడ్డితో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భేటీ.

**- నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం పట్ల హర్షం.**
**- శ్రీ సీతారామచంద్రస్వామి వారి తీర్థప్రసాదాలు అందజేత.**

జన సముద్రం న్యూస్, మణుగూరు, మార్చ్ 15.

ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణలో విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం ఆయన పత్రిక ప్రకటనలో భాగంగా మాట్లాడుతూ మారుమూల గిరిజన నియోజకవర్గమైన పినపాక నియోజకవర్గం కు నిరుపేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును, దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకోసం తాను చేసిన విజ్ఞప్తిని గుర్తించి, నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తూ, 200 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి కేటాయించారని ఆయన పేర్కొన్నారు. అందుకు కృతజ్ఞతా భావంగా ఈరోజు సీఎం రేవంత్ రెడ్డితో తాను ప్రత్యేకంగా భేటీ అయి, నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపి, సీఎం రేవంత్ రెడ్డికి భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో నియోజక వర్గానికి మంజూరైన రెసిడెన్షియల్ స్కూల్ లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, సౌకర్యాలు కల్పిస్తామని సీఎం తెలిపారని చెప్పారు.
ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు,



రాష్ట్రంలోని అన్ని రకాల రెసిడెన్షియల్ స్కూళ్లను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు, వీటిని ఇకపై 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు'గా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంప్‌సలు ఏర్పాటు చేస్తారని, ఇందుకోసం రూ.5000 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అలాగే మన నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న స్కూలుకు 200 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణలోని పాఠశాలల స్థితిగతులు మార్చేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# అనుమతి లేని ఇసుకను, జెసిబిని సీజ్ చేసిన రెవెన్యూ, పోలీస్ శాఖ.

## -మండల అధికారులపై పలువురి ప్రశంసల జల్లు.



జనసముద్రం న్యూస్, పినపాక, మార్చ్ 15.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం ఇ.బయ్యారం క్రాస్ రోడ్లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో అధికంగా ఇసుక నిల్వలు ఉండడంతో ఇసుకకు అనుమతి ఉందా లేదా అని అనుమానంతో పత్రిక విలేఖరి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేయడం ద్వారా వెంటనే స్పందించిన రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగం నిమిషాల వ్యవధిలోనే తహసిల్దార్ అద్దంకి నరేష్ బంకుకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడ ఉన్న ఇసుకకు ఎటువంటి అనుమతి లేకపోవడంతో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 20ట్రాక్టర్ల ఇసుకను, సంబంధిత జెసిబి ని సీజ్ చేశారు.ఇండియన్ ఆయిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పక్కనే ఉన్న ఇటుక బట్టిలో నిల్వ ఉంచిన ఇసుకను సైతం సీజ్ చేశారు. ఎవరైనా సరే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణా చేపడితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. మండలంలో ఎవరైనా ఎక్కడైనా సరే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లయితే తమకు సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. ఇసుక అవసరమున్నవారు ర్యాంపు నుండి డిడి ద్వారా తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ సమ్మయ్య , ఆర్ ఐ గణపతి, హెడ్ కానిస్టేబుల్ దిలీప్ కుమార్, సెక్రటరీ చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు
యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి
మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram